RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :340 మంగళవారం, ఏప్రిల్ 7, 2026, పేజీలు -20 వెల :5/-

## ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమా నాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వం పై పోరాడిన వీరులంటూ - మిగతా2లో



## హామీలను అమలు చేసిన
## ఘనత మాది



తెలంగాణ పత్రిక ప్రతినిధి : అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర - మిగతా2లో

## తులం బంగారం హామీ పై మంత్రి
## శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు పై రాజకీయ దుమారం కొనసాగుతున్న వేళ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఒక యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ఇప్పటికే మెజారిటీ హామీలను అమలు చేశామని, మిగిలినవన్నీ ఈ ఐదేళ్ల పదవీ - మిగతా2లో



## పాక్ సోషల్ మీడియా సమాచారంతోనే
## కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్లు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాకిస్థాన్ సోషల్ మీడియా సమాచారం ఆధారంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ భారత ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రధాని నరేంద్రమోదీ ఆరోపించారు. ప్రతిపక్షం పాకిస్థాన్‌తో సంబంధాలు నెరపుతోందని ఆరోపించారు. అసోంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, దేశ భద్రత పై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం - మిగతా2లో



## కెసిఆర్ కార్యాలయం పై దాడి



తెలంగాణ పత్రిక ప్రతినిధి :
గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. ఆర్టీసీ బస్సులన్నీ డిపోకే పరిమితమయ్యాయి. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. బంద్ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు పై దాడి చేయడం దుర్మార్గమని - మిగతా2లో

## హార్ముజ్ జలసంధిని
## వెంటనే తెరవండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి :
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ పై బూతులతో రెచ్చిపోయారు. తాను ఎంతగా హెచ్చరించినా హార్ముజ్ జలసంధిని ఇరాన్ తెరవకపోవడంతో ట్రంప్ తీవ్ర ఆవేశానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తన సోషల్ మీడియా అకౌంట్ ట్రూత్ వేదికగా ఇరాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు. హార్ముజ్ జలసంధిని తెరవకుంటే ఇరాన్ పై భీకర దాడులు తప్పవని హెచ్చరించారు. - మిగతా2లో



## అకాల వర్షంతో పంట
## నష్టపోయిన రైతులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి :
అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. వరి, అరటి, మామిడి పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు చెబుతున్నా.. ఎక్కడా అలాంటి కార్యక్రమాలు లేవని - మిగతా2లో





## బంజారాలకు పార్టీలో
## తగిన ప్రాధాన్యం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి - మిగతా2లో

## ఆరు గ్యారెంటీల పై గ్రామాలకు
## వెళితే తెలుస్తుంది



తెలంగాణ పత్రిక ప్రతినిధి : కేరళం రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి గొప్పలు చెప్పడం తప్ప, అక్కడ రేవంత్‌ను చూసి ఓటేసేదెవరిన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు - మిగతా2లో

## ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులు నిలిపివేత




తెలంగాణపత్రిక ప్రతినిధి : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మే 31వరకు ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌కు వెళ్లే సర్వీసులను, అక్కడి నుండి వచ్చే అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ప్రయాణికులు, విమాన సిబ్బంది భద్రతను దష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు - మిగతా2లో

## పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం

తెలంగాణపత్రిక ప్రతినిధి : అమెరికా-ఇరాన్ యుద్ధ సమయం వల్ల చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలు పెట్రోల్, డీజిల్ కోసం అల్లాడుతున్నాయి. మన దేశంపై పెద్దగా ప్రభావం లేకున్నా, దీర్ఘకాలం ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భారత్ కూడా - మిగతా2లో



## హామీలను అమలు చేసిన ఘనత మాది

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగు తున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం.

## తులం బంగారం హామీ పై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు

-మొదటిపేజీ తరువాయి

ఈ ఐదేళ్ల పదవీ కాలంలోనే నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా తులం బంగారం హామీని కూడా త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కావాలనే '420 హామీలు' అంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని, వారి జిమ్మిక్కులను ప్రజలు నమ్మరని మంత్రి ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ప్రాక్టికల్‌గా ఉంటూ ఆచరణాత్మక పథకాలను రూపొందిస్తోందని, కొద్దిగా ఆలస్యమైనా ప్రతి మాటనూ నిలబెట్టుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. సీఎం ఒక కెప్టెన్‌లా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని, కేబినెట్ అంతా ఐక్యంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు.

## కెసిఆర్ కార్యాలయం పై దాడి

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు పై దాడి చేయడం దుర్మార్గమని తెలిపారు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌కు దాడుల సమాచారం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు హామీలపై దృష్టి సారించాలని సూచించారు. హామీలను మరిచి ప్రతిపక్షాలపై దాడులు చేయడమేంటని వంటేరు ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా వారి ఆఫీసుల్లో మోదీ ఫొటో పెట్టారా అని నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యేల ఆఫీసుల్లోనూ సీఎం ఫొటో పెట్టిస్తారా అని ప్రశ్నించారు.గజ్వేల్ ఎమ్మెల్యే అధికార కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. బీఆర్ఎస్ శ్రేణుల పిలుపు మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. గజ్వేల్ బంద్‌లో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ముందు బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా సోమవారం బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాద పూర్వకంగా వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం

-మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలోనే భారత్ తన 'థార్' ప్రణాళికను అమలు చేస్తోంది. థార్ ఎడారి ప్రాంతంలో ఉన్న చమురు క్షేత్రాల నుంచి ముడి చమురు ఉత్పత్తిని పెంచింది. రికార్డ్ స్థాయిలో 1202 బ్యారెళ్ల ముడి చమురును జోధ్ పూర్ ఆయిల్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి చేస్తోంది. గతేడాది ఇక్కడి నుంచి రోజుకు 705 బ్యారెళ్ల ఉత్పత్తి మాత్రమే జరిగేది. ఈ సంక్షోభం నేపథ్యంలో గతేడాది కన్నా 70 శాతం అధిక చమురు ఉత్పత్తిని పెంచింది. ఆయిల్ ఇండియా, జైసల్మేర్‌లోని బఘేవాలా చమురు క్షేత్రం నుండి ముడి చమురును ట్యాంకర్ల ద్వారా గుజరాత్‌లోని మెహసానాలో ఉన్న ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ప్లాంట్లకు రవాణా చేస్తుంది. అక్కడి నుండి, ఆ ముడి చమురును పైప్‌లైన్ ద్వారా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న కోయాలి గ్గి÷నైరీకి రవాణా చేస్తారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఆయిల్ ఇండియా తన రాజస్థాన్ ఫీల్డ్ నుంచి 43,773 మెట్రిక్ టన్నుల ముడి చమురును ఉత్పత్తి చేసింది. ఈ ఏడాది 32,787 మెట్రిక్ టన్నుల కన్నా ఎక్కువ ఉత్పత్తి చేస్తోంది. థార్ ఎడారిలోని చమురు ఈ సమయంలో కీలకంగా మారుతోంది. బికనేర్-నాగౌర్ సబ్ బేసిన్‌లో ఉన్న బఘేవాలా చమురు క్షేత్రం భారతదేశంలోని కొన్ని చమురు క్షేత్రాల్లో ఒకటి. ఆయిల్ ఇండియా 19 బావులలో సీఎస్ఎస్ కార్యకలాపాలను పూర్తి చేసింది.

## ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులు నిలిపివేత

-మొదటిపేజీ తరువాయి

మే 31 వరకు ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌కు వెళ్లే సర్వీసులను, అక్కడి నుండి వచ్చే అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ప్రయాణికులు, విమాన సిబ్బంది భద్రతను దష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. ఈ కాలంలో ప్రయాణానికి ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని, లేదా ఒకసారి ఉచితంగా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తామని ప్రకటిచింది. మే 31 తర్వాత అప్పటి పరిస్థితులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది.

# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా

-మొదటిపేజీ తరువాయి

నిరంకుశత్వం పై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశర్వం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్భందాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులు గా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్భంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్ సోషల్ మీడియా సమాచారంతోనే కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్లు

-మొదటిపేజీ తరువాయి

దేశ భద్రత పై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పాకిస్థాన్ పాటనే పాడిందని మండిపడ్డారు. ఈ సంబంధం ఎప్పటి నుంచో సాగుతోందని అన్నారు. జాతీయ భద్రతకు ఇది పెను ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఇటీవల రెండు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వారు పాకిస్థాన్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్లు గుర్తించామని ఆరోపించారు. నిన్న పవన్ ఖేరా, గౌరవ్ గొగోయ్ ఢిల్లీలో, గౌహతిలో రెండు మీడియా సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ సందర్భంగా వారు మాట్లాడిన సమాచారం పాక్ సోషల్ మీడియా నుంచి తీసుకున్నదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసోంలో ఎన్నికలను ప్రభావితం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు పడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలు నిర్వహించిందని, ఇలా ఇంతకుముందు ఎప్పుడూ జరగలేదని తెలిపారు. ఈ ప్రతి టాక్ షోలోనూ కాంగ్రెస్ గెలవాలని పాకిస్థాన్ మీడియా కోరుకుందని వెల్లడించారు.

# హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి

-మొదటిపేజీ తరువాయి

హోర్ముజ్ జలసంధిని తెరవండి. లేకుంటే ఇరాన్‌లో కాదు. నరకంలో ఉన్నట్లే. చూస్తూ ఉండండి. అల్లాను ప్రార్థించండి అంటూ ట్రంప్ పేర్కొన్నాడు. అంతేకాదు.. ఇందుకోసం రాయలేని రీతిలో బూతు పదాల్ని వాడాడు. హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాల్సిందే అని ఇరాన్‌కు ఇప్పటికే ట్రంప్ హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. తాను చెప్పినట్లు చేయకపోతే ఇరాన్‌లోని బ్రిడ్జిలు, పవర్ ప్లాంట్లపై దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. తీవ్రంగా గాయపడిన తమ ఎఫ్-15 యుద్ధ విమాన సిబ్బందిని ఇరాన్‌లోని పర్వత ప్రాంతాల నుంచి రక్షించామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. పగటిపూటే.. దాదాపు ఏడు గంటలపాటు శ్రమించి ఈ రెస్క్యూ ఆపరేషన్ చేశామన్నారు. పౌరులకు, విమానాలకు ఎక్కువ ప్రమాదం ఉండే ఇలాంటి ఆపరేషన్ చాలా అరుదని చెప్పారు. అయితే, ట్రంప్ హెచ్చరికను ఇరాన్ తేలికగా తీసుకుంది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. ఇరాన్ కూడా కువైట్, బహ్రెయిన్‌లోని చమురు కేంద్రాలపై దాడులు చేస్తోంది. అలాగే, తమ దేశంలోని పౌర కేంద్రాలపై దాడులు చేస్తే తాము కూడా మరింత బలంగా దాడి చేస్తామని ఇరాన్న ఇప్పటికే హెచ్చరించింది. ఇంకోవైపు ఇజ్రాయెల్ దళాలు లెబనాన్ రాజధాని అయిన బీరుట్‌పై దాడులు చేస్తున్నాయి. అలాగే, ఆదివారం అమెరికాకు చెందిన యుద్ధ విమానాల్ని కూల్చివేశామని ఇరాన్ తెలిపింది. సీ-130 అనే రెండు రవాణా విమానాల్ని, రెండు బ్లాక్ హ్యాక్ అనే హెలికాప్టర్లను కూల్చినట్లు తెలిపింది. మరోవైపు అణు ఆధారిత విద్యుత్ క్షేత్రాలపై దాడుల వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని ఇరాన్ ఆందోళన వ్యక్తం చేసింది. రేడియో ధార్మిక పదార్థాలు భూ, జలాలు, వాతావరణంలోకి విడుదలయితే ఇరాన్‌తో పాటు ఇరాన్ ఆవల కూడా మానవ, పర్యావరణ విపత్తులకు దారితీయవచ్చునని పేర్కొంది. అందువల్ల అమెరికా, ఇజ్రాయిల్ తమ దేశంలోని అణు విద్యుత్ స్థావరాలను లక్ష్యం చేసుకొని చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించాల్సిందిగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియా గుటెర్రెస్‌కు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఒక లేఖ రాశారు. ఈ లేఖను ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఇరాన్‌లో పనిచేస్తున్న ఏకైక అణు విద్యుత్ ప్లాంటుపై పదే పదే జరుగుతున్న దాడులు పశ్చిమాసియాలో మానవ, పర్యావరణ ప్రమాదాలకు దారితీస్తాయని అరాగ్చీ హెచ్చరించారు. బుషెహర్ స్థావరంపై జరుగుతున్న దాడులను సహించలేని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. రేడియో ధార్మిక పదార్థాలు కలుషితమైతే ఇరాన్ సరిహద్దులకు ఆవల కూడా తీవ్ర పరిణామాలు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. బుషెహర్ ఎ÷-లాంటుపై నాలుగుసార్లు దాడి జరిగిందని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్ ద్వారా ఆయన తెలియజేశారు. రేడియో ధార్మిక పదార్థాలు విడుదలైన పక్షంలో టెహ్రాన్ కంటే గల్ఫ్ సహకార మండలి సభ్య దేశాలకే ముప్పు ఎక్కువ అని చెప్పారు. ఇరాన్ యుద్ధం కారణంగా పెరుగుతున్న చమురు ధరలతో లాభాలు దండుకుంటున్న ఇంధన కంపెనీలపై పన్నులు విధించాలని ఐదు యూరోపియన్ దేశాల ఆర్థిక మంత్రులు సూచించారు. ఈ మేరకు జర్మనీ, ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, ఆస్ట్రియా దేశాల ఆర్థిక మంత్రులు ఈయూ కమిషన్‌కు ఓ లేఖ రాశారు. 'మనమంతా సంఘటితంగానే ఉన్నామని, చర్య తీసుకునేందుకు సిద్ధమేనని సంకేతం పంపడానికి ఇలాంటివి అవసరం' అని వారు అభిప్రాయపడ్డారు. చమురు కంపెనీలపై భారీగా పన్నులు విధించడం ద్వారా సామాన్య ప్రజలపై భారం తగ్గుతుందని వారు తెలిపారు. దక్షిణ లెబనాన్‌లో ఐరాస శాంతి పరిరక్షక కేంద్ర కార్యాలయానికి చెందిన 17 నిఘా కెమేరాలను ఇజ్రాయిల్ ధ్వంసం చేసింది. కోస్తా ప్రాంతంలోని నఖురా పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ కెమేరాలను ఇజ్రాయిల్ దళాలు ధ్వంసం చేశాయని లెబనాన్‌లో ఐరాస తాత్కాలిక దళాల (యునిఫిల్) ప్రతినిధి కండిస్ అర్డియల్ తెలిపారు. పట్టణంలో తిష్ట వేసిన ఇజ్రాయిల్ సేనలు అక్కడి భవనాలను పెద్ద సంఖ్యలో నేలమట్టం చేశారని ఆమె అన్నారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులు

-మొదటిపేజీ తరువాయి

వర్షాలకాలంలో సైతం పంట నష్టం జరిగినా, వివరాలు సేకరించినా ఇంతవరకూ ఒక్క రూపాయి కేటాయించలేదని మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలకు నష్టం జరిగినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వడగండ్ల వాన కారణంగా తీవ్రంగా పంట నష్టం జరిగినా, ఇప్పటి వరకు కలెక్టర్ గాని, సంబంధిత అధికారులు గాని స్పందించలేకపోయారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఇటీవల వడగండ్ల వానకు జిల్లాలోని సాలూరా, ధర్పల్లి, నిజామాబాద్ రూరల్, సిరికొండ, కామారెడ్డి జిల్లా బీర్కూర్ తదితర మండలాల్లో వరి, మక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయి. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కూరగాయలు దెబ్బతినగా, మామిడి కాయలు రాలిపోయాయి. సాలూరా మండలంలోని ఖాజాపూర్, హున్సా, మందర్న, ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడ్గు, దమ్మన్నపేట్, గోవింద్‌పల్లి, కేశారం, ధర్పల్లి, బెలియతండా, సిరికొండ మండలంలోని తాటిపల్లి, పెద్దవాల్గోట్, పందిమడుగు, కొండూర్, చీమన్‌పల్లీ, జినిగ్యాల తదితర గ్రామాల్లో పంటలు దెబ్బతిని రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట కండ్ల ముందే రాలిపోతుంటే ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ఇందల్వాయి రోడ్డు, దమ్మన్నపేట్ రోడ్డులో అడ్డంగా చెట్లు నేలకూలాయి. ధర్పల్లి, సిరికొండ మండలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడిపోయాయి. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. నిజామాబాద్ రూరల్ మండలంలోని మాధవనగర్‌లో రామసాని కామయ్యకు చెందిన ఐదు గేదెలు విద్యు త్‌షా క్‌తో మృత్యువాత పడ్డాయి. ఈదురుగాలులకు ఓ చెట్టు కూలి విద్యుత్ స్తంభంపై పడింది. దీంతో స్తంభం విరిగి విద్యుత్ తీగలు తెగి ఇంటి వద్ద కట్టేసి ఉంచిన ఐదు గేదెలపై పడడంతో అవి అక్కడికక్కడే మృతిచెందాయి.

# ఆరు గ్యారెంటీల పై గ్రామాలకు వెళితే తెలుస్తుంది

-మొదటిపేజీ తరువాయి

సీఎం స్థాయిని రేవంత్‌రెడ్డి దిగదార్చేలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవిష్యత్తును అభాసుపాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి ఎక్కవ కాలం ప్రజల్లో నిలువలేరని అన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి రేవంత్ మన పరువు తీస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో తిరిగి తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తున్నామో ప్రజలను అడిగితే చెబుతారని అన్నారు. ప్రధాన అంశాలైన గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ పద్దులపై చర్చలు నడుస్తున్న సమయంలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారానికి వెళ్లాడని వివరించారు. గజ్వేల్‌లోని మాజీ సీఎం కేసీఆర్ క్యాంపు ఆఫీసుపై చేసిన దాడి ప్రభుత్వ కార్యాలయంపై దాడేనన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ మంత్రి పార్లమెంట్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై నెగెటివ్‌గా మాట్లాడారని, ఆయనకు తన శాఖపై పూర్తి అవగాహన లేదన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో ఆ నియోజకవర్గ ప్రజలతో రెఫరెండం పెట్టిస్తే తెలుస్తుందన్నారు. బయటకు వస్తే కాంగ్రెస్ అంటూ, విచారణ జరిపితే ఎమ్మెల్యే పదవి పోతుందని బీఆర్ఎస్‌లో ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం ఊసరవెల్లి రాజకీయాన్ని తలపిస్తున్న దన్నారు. మేడారం జాతరలో నాసిరకం పనులు చేయడంతోనే రెండు టన్నుల బండరాయి బాలుడి కాలుపై పడి తీవ్ర గాయాలవడంతో వైద్యులు ఆపరేషన్ చేసి కాలు తొలగించారని అన్నారు. ప్రమాదాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో భూగర్భ జలాలు సమృద్ధి ఉంటే కాంగ్రెస్ పాలనలో అడుగంటుతున్నాయని, దీంతో వ్యవసాయ బావుల్లో రైతులు పూడిక తీస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదని, ప్రజాపీడిత పాలన అని ఆయన ఆరోపించారు. తెలంగాణలో ఫ్యాక్ష న్ రాజకీయాలు, దాడులకు సీఎం రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నాడని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే దిక్కుతోచని స్థితిలో కాంగ్రె స్ దాడులకు తెగబడుతున్నదన్నారు. హామీలు మరిచి దాడులతో డైవర్షన్, కరప్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని ఆరోపించారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేసే వారికి ఎలా బుద్ధి చెప్పాలో తెలంగాణ ప్రజానికానికి తెలుసని ఆయన పేర్కొన్నారు

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

**-పట్టించుకోని విద్యుత్ శాఖాధికారులు.**

కామారెడ్డి ,ఏప్రిల్ 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని ప్రధాన రోడ్లపై విద్యుత్స్తంభాలు వాహనదారులను భయపెడుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాల్లో రోడ్లపై ఉన్న స్తంభాలను విద్యుత్శాఖ అధికారులు పట్టించుకోవట్లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా నుంచి జీవదాన్ పాఠశాల వెళ్లే దారిలో ఓ భారీ భవనంలో సూపర్ మార్కెట్, ఓ ప్రైవేటు పాఠశాల కొనసాగుతున్నాయి. ఆ పక్కనే మరో స్కూల్ కూడా ఉంది. అలాగే కొద్ది దూరం ముందుకు వెళ్తే మూడు అపార్టుమెంట్లు ఉన్నాయి. వీటన్నిటికి వెళ్లే దారి సూపర్ మార్కెట్, లయోలా పాఠశాల మధ్యలో ఉంది. అయితే ప్రధాన రహదారికి ఆనుకుని పాఠశాలకు వెళ్లే దారిలో అటు ఇటువైపుగా సిమెంట్ విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. రోడ్డు మధ్యలో మాత్రం ఇనుప విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కార్లు, బైక్లపై వెళ్తుండగా రద్దీ ఏర్పడుతోంది. మధ్యలో విద్యుత్ స్థంభం ఉండడంతో రహదారి ఇరుకుగా మారుతోంది. అలాగే పాఠశాలలకు సంబంధించిన బస్సులు సైతం అదే



దారిలో వెళ్తు ప్రమాదాల గురయ్యే అవకాశాలు ఉన్నాయి అని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బుధవారం దిశా సర్వసభ్య సమావేశం

**-జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పురోగతిపై సమగ్ర సమీక్ష కోసం బుధవారం దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వ తేదీన ఉదయం 11.00 గంటలకు ఐడీఓసీ కార్యాలయంలో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు . ముందుగా ఈ సమావేశాన్ని మధ్యాహ్నం 3.00 గంటలకు నిర్వహించాలని నిర్ణయించగా, పరిపాలనా కారణాల వల్ల సమయాన్ని సవరించి ఉదయం 11.00 గంటలకు మార్చినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు, సభ్యులు ఈ మార్పును గమనించి సమయానికి హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగనుండగా, కో-చైర్మన్గా మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొననున్నారు. శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, మున్సిపల్ మేయర్స్ , దిశా కమిటీ సభ్యులు, సంబంధిత అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతి, నిధుల వినియోగం, లక్ష్యాల సాధన, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై విస్తృతంగా చర్చించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు




తమకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలు, వివరాలతో సమావేశానికి సిద్ధంగా హాజరు కావాలని ఆదేశించారు.

## పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్కుమార్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6

సింగరేణి ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఔ సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ ఔ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో సోమవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ ఔ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, గ్రాట్యుటీకి సంబంధించిన విషయాల గురించి సమీక్షించి టెర్మినల్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదే విధముగా సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులకు సంబందించి 2025-26 ఆర్థిక సంవత్సరం సంబందించిన యక్చ్యురియల్ వాల్యుయేషన్ నివేదికలను త్వరితగతిన పంపించాలని, అదేవిధముగా ఉద్యోగుల పదవీ విరమణ రోజున ఉద్యోగులకు మెడికల్ కార్డులను అందజేసిన సంబందిత అధికారులను సిబ్బందిని అబినందించారు. ఇదే స్ఫూర్తిని రానున్న నెలలలో కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ ఔ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు. బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ అన్ని



ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# బీటీ రణదీవే జీవితం కార్మికులకు ఆదర్శం : మురహరి

తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 6

దమ్మపేట సిఐటియు అఖిలభారత వ్యవస్థాపక అధ్యక్షులు కార్మిక వర్గ ముద్దుబిడ్డ కామ్రేడ్ బిటి రణదీవే కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి అనేక విజయాలు సాధించి పెట్టినారు అని సి ఐ టి యు మండల కన్వీనర్ మురహరి రఘు అన్నారు. బి టి ఆర్ వర్ధంతి సభ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు జరిగింది.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ బీటీ రణధీవే కార్మిక సంఘాలను ఐక్యం చేసి దేశంలో అనేక సంఘాలు స్థాపించారని వాటి నాయకత్వం వహించి ఆందోళన పోరాట నిర్వహించారని స్వాతంత్రం రాకముందు మొట్టమొదటి రైల్వే కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మెను నిర్వహించారని,జూట్ మిల్లు కార్మికుల హక్కుల కోసం పోరాడు చేశారని ఆయన జీవితం నేటి కార్మిక వర్గానికి ఆదర్శం కావాలని అని అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఐ టి యు నాయుకులు రామకృష్ణ,రాఘవయ్య నరసింహారావు,




రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలి








**-100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకోవాలి.**

**-మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న మణుగూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా ఈ సందర్భంగా ఎస్పీ పరిశీలించారు.



పాత పోలీస్ క్వార్టర్స్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ నాగబాబు, ఎస్సై శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సంక్షేమానికి కృషి



కామారెడ్డి, ఏప్రిల్6,(తెలంగాణ జిల్లా ప్రతినిధి)

దేశ రక్షణ రంగమైన త్రివిధ దళాల్లో విధులు నిర్వర్తించి,దేశ సరిహద్దులను అనునిత్యం కాపాడిన మాజీ సైనికుల సంక్షేమానికి కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని కామారెడ్డి జిల్లా సైనిక జిల్లా మాజీ అధ్యక్షులు పాపిరెడ్డి అన్నారు. ఈ మేరకు తనవంతుగా విశ్రాంత సైనికుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ మేరకు జిల్లా సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చించారు. అలాగే రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి కూడా చర్చ జరిగిందని తెలిపారు.

## ప్రజావాణి విజ్ఞప్తులను సత్వర పరిష్కారం చూపాలి

**-వివిధ సమస్యలపై ప్రజల నుండి 98 దరఖాస్తుల స్వీకరణ**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 ఏప్రిల్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కు మండల కేంద్రంలో ఘనంగా సన్మానం



భిక్కనూరు ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రానికి చెందిన యువకుడు కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల నియామకమైన గంగల రవీందర్ ముదిరాజ్ ,పట్టణానికి చెందిన యువకులు అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు,ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచేందుకు సమాచారం హక్కు చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గజ్జె వేణు ముదిరాజ్, బత్తులయాదగిరి, చక్రపాణి, ప్రశాంత్, రాజు, వేణు, బోయినిస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం

**-మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్**

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 ఏప్రిల్



మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీ వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో బిజెపి జెండా ఎగరవేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, మెదక్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్ గారు, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, బీసీ మూర్ఛ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, యువ మోర్చా అధ్యక్షుడు సతీష్, బిజెపి సర్పంచ్ బెండవీన, బిజెపి మెదక్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, బిజెపి సీనియర్ నాయకులు పబ్బ లక్ష్మణ్ బాబా సాయికుమార్,వడ్ల జనార్ధన్, వేణుగోపాల్ అల్లం మధు, మనోజ్ కుమార్, కృష్ణారెడ్డి, సన్నీ ,రాహుల్ ,బబ్లు ఆఫీస్ సెక్రటరీ సాయికుమార్ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాంజెండర్ లకు పునరావాస పథకం కింద రెండు యూనిట్లు మంజూరు

-కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 06,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):
కామారెడ్డి జిల్లాకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పునరావాస పథకం కింద 2 యూనిట్లను ట్రాన్స్జెండర్ లకు మంజూరు చేయడం జరిగింది. జిల్లాకలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా రూ.75000/- చెక్కులను ఇద్దరు ట్రాన్స్జెండర్ లకు పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వం అందించే ఈ సహాయం తమకు ఎంతో బలం చేకూరిందని ట్రాన్స్జెండర్ వ్యక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి. ఏ. ప్రమీల సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్ పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కామారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం




కామారెడ్డి , ఏప్రిల్ 06,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):
కామారెడ్డి జిల్లా కేంద్రంలోగురువారం జరిగిన అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన కమిటీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షులుగా బత్తుల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బండారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజు, సంయుక్త కార్యదర్శిగా భార్గవ్ చంద్ర భూపాల్, కోశాధికారిగా విఠల్ రావు వు, లైబ్రరీ సెక్రటరీగా దేవేందర్ గౌడ్, క్రీడల కార్యదర్శిగా యాదగిరి, మహిళా విభాగం ప్రతినిధిగా షబానా బేగం, కార్యవర్గ సభ్యులుగా గంగరాజు, సింజిత్, షేక్ ఇర్ఫాన్ హుస్సేన్, ఈ కార్యవర్గం సంవత్సరం పాటు కొనసాగుతుంది.ఈ కార్యక్రమం లో జిల్లా జడ్జి వరప్రసాద్, డి ఎల్ ఎస్ ఏసెక్రటరీ నాగరాణి,సీనియర్ సివిల్ జడ్జి సుమలత,జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి దీక్ష సీనియర్ న్యాయవాదులు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కామారెడ్డిప్రజావాణికి 154 దరఖాస్తులు

కామారెడ్డి , ఏప్రిల్ 06,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):



కామారెడ్డి జిల్లా కలెక్టరేట్లోప్రతీ సోమవారం నిర్వహించే ప్రజవాణి కార్యక్రమం లో కలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన ప్రజవాణి లో 154 దరఖాస్తు లు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఆయా శాఖల కు సంబందించిన దరఖాస్తు లు సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని అన్నారు.

# పారదర్శకంగా ప్రజపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమలను అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 ఏప్రిల్
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమలను జిల్లా అధికారులు పక్కగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, క్షేత్రస్థాయి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6
సోమవారం జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మొదటగా ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఔట్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒక వృద్ధుడు తనకు ఎవరూ లేరని, ప్రమాదంలో కాలు కోల్పోయినట్లు తెలియజేస్తూ సహాయం కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ వృద్ధుడి పూర్తి వివరాలు సేకరించి, కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇన్‌పేషెంట్ విభాగంలో వడదెబ్బ కేసులు నమోదవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలలో భాగంగా మండల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఇప్పటికే ఆలస్యమైనందుకు కారణాలు అడిగి తెలుసుకుని, తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఆసుపత్రి లో ఔషధ నిల్వ గదిని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన ఔషధాల వివరాలు వాస్తవ నిల్వలను సరిపోల్చి పరిశీలించారు. ఔషధాల నిల్వలు సరిపడా ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న మందులు ఎంతో విలువైనవి అని , వాటిని పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, బహిరంగ మార్కెట్లో విక్రయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను కూడా తనిఖీ చేసిన కలెక్టర్, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు, వారి బాధ్యతలు, సేవల సమయపాలనపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే ముఖ్య కేంద్రాలని, ఇక్కడ అందించే సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రోగులకు సమయానుకూలంగా సేవలు అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన అన్ని ఔషధాలు, వైద్య పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బలు, నీరసం వంటి సమస్యలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని,ప్రజలకు తగిన జాగ్రత్తలు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, మెడికల్ అధికారి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నలుగురి ఎంపిక

కామారెడ్డి , ఏప్రిల్ 06,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):
కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎన్ ఫార్మా టెక్నాలజీస్, హైదరాబాద్ కంపెనీలు సోమవారంజాబు మేళా నిర్వహించడం జరిగినది .ఇట్టి మేల ఇట్టి జాబ్ మేళాకు అధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు వారికి రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించారు సుమారుగా 50 మంది అభ్యర్థులు ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీకి ఎంపిక కావడం జరిగినది ఐటిఐ అభ్యర్థులు నలుగురు ఎంపిక కావడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీ షేక్ సలాం , కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి జయ కుమారి , ఐటి అసోసియేట్ జిల్లా కలెక్టరేట్ శ్రీ కాంత్ ఎంఎస్ఎన్ ఫార్మా హెచ్ ఆర్ శ్రీ సీతారాం , శిరీష ,రవి , కళాశాల సిబ్బంది సంతోష్ రెడ్డి, సాయినాథ్ ,ప్రవీణ ,యోగిత పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సీతారాం ఎంపిక చేయబడిన అభ్యర్థులకు ఉద్యోగ శిక్షణతో పాటు టి ఐ ఎస్ ఎస్వారి సౌజన్యంతో డిగ్రీ విద్యను అందిస్తామని తెలియజేశారు మరియు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తామని తెలియజేశారు శ్రీకాంత్ ఎంపీసీ చదివి EAPCET లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత ఇంజనీరింగ్ విద్యా హాస్టల్ వసతి కల్పిస్తామని భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల కామారెడ్డి లో నిర్వహిస్తామని తెలియజేశారు కళాశాల ప్రిన్సిపల్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తు కార్యక్రమాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసి అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తమ కళాశాల ముందంజలో



ఉంటుందని మరియు విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లీష్ పైన శిక్షణ ఇస్తామని డిజిటల్ బోధన చే స్తామని తెలియజేశారు జిల్లా నోడల్ అధికారి సలాం ధన్యవాదాలు తెలియజేస్తూ అభ్యర్థులు మంచి నైపుణ్యాలను నేర్చుకోవాలని ఉద్యోగాలు సంపాదించాలని వారికి స్ఫూర్తి నింపారు.

# హిందువుల మనోభావాలను కించపరిచే మతోన్మాదుల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలీ

-బి జె పి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 ఏప్రిల్
హిందువుల మనోభావాలను కించపరిచే మతోన్మాదుల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవా లీ అని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మెదక్ పట్టణం గాంధీ నగర్ లోని హనుమాన్ ఆలయంలో ఒక ముస్లిం వ్యక్తి ఒక మతోన్మాది అలయన్ని అపవిత్రం చేయాడన్ని వ్యతిరేకిస్తు ఈరోజు పార్టీలకతీతంగా హిందూ సంఘాలు జరిపిన మెదక్ బంద్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని హిందువులందరికీ మద్దతు తెలపడం జరిగింది భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు మాట్లాడుతూ నిన్న మెదక్ పట్టణం గాంధీ నగర్ లోని హనుమాన్ ఆలయంలో ఒక ముస్లిం వ్యక్తి ఒక మతోన్మాది మూత్ర విసర్జన చేయడం చాలా బాధాకరం హిందువుల మనోభావాలను కించపరిచేలా వ్యవహరిస్తున్నటువంటి ఇలాంటి మతోన్మాదుల పై వెంటనే పోలీస్ శాఖ మరియు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హిందువులందరం డిమాండ్ చేస్తున్నాం. మరి ఎప్పుడు ఇలాంటివి జరగకుండా హిందువులకు న్యాయం చేయాలని కోరుతున్నాం. అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి మెదక్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్ గారు, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, బీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, యువ మోర్చా అధ్యక్షుడు



సతీష్, బిజెపి సర్పంచ్ బెండవీన, బిజెపి మెదక్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్,వీశ్రీఅ రెడ్డి, బిజెపి కౌన్సిలర్లు ఇప్ప అఖిలభారత్ పబ్బరాజమణి లక్ష్మణ్ బిజెపి సీనియర్ నాయకులు సాయికుమార్, వడ్ల జనార్ధన్, వేణుగోపాల్ అల్లం మధు, మనోజ్ కుమార్, కృష్ణారెడ్డి, సన్నీ ,రాహుల్ ,బబ్లు ఆఫీస్ సెక్రటరీ సాయికుమార్ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# బాన్సువాడ ఆసుపత్రి కి రాష్ట్ర స్థాయిపురస్కారం

కామారెడ్డి , ఏప్రిల్0 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపిన ఆరోగ్య శాఖ సిబ్బందిని, ఆసుపత్రులను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ప్రభుత్వ ఆసుపత్రి లో ఎక్కువ కాన్పులు నిర్వహించిన కామారెడ్డి జిల్లాబాన్సువాడ ఆసుపత్రి ఉత్తమ ఆసుపత్రి గా ఎంపికైంది. రవీంద్ర భారతి లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రేపు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజ నరసింహ చేతులమీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విజయ భాస్కర్ అవార్డు అందుకోనున్నారు. వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్ ద్వారా ఇట్టి సమాచారాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ , డిసి హెచ్ఎస్డా.విజయ భాస్కర్ అందుకున్నారు.అవార్డు బాధ్యతను పెంచింది: డా. విజయ భాస్కర్. బాన్సువాడ ఆసుపత్రి కి రావడం చాలా సంతోషకరమని డా. విజయ భాస్కర్ తెలిపారు. ఆసుపత్రి లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి కి ఈ అవార్డు అంకితమిస్తున్నట్టుగా ఆయన తెలిపారు. ఆసుపత్రి పురోభవృదిలో అనునిత్యం తమ వెంట ఉండే ఎమ్మెల్యేపోచారం శ్రీనివాస్ రెడ్డి కి, కలెక్టర్,



ఆశిష్ సంగ్వాన్ కి, సబ్ కలెక్టర్. కిరణ్మయి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమ గురుకులాల్లో ఇంటర్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి , ఏప్రిల్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2026-27కు గాను ఇంటర్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ రెగ్యులర్ జూనియర్ కాలేజీలు , సీవోఇలు, వృత్తివిద్య, సైనిక కాలేజీల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలుర) ఎల్లారెడ్డి ప్రిన్సిపాల్ జి.నాగేశ్వరరావు తెలిపారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 25 వరకు ఆన్లైన్లో విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ ప్రవేశాలు తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రవేశ పరీక్ష మే 13 (బుధవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమర్పించాలనుకునే అభ్యర్థులు అధికారిక వెబ్సైట్



http://tgswreis.telangana.gov.in ద్వారా ఆన్లైన్లో అప్లయ్ చేసుకోవాలని సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఐ సి ఎస్ ఈ/సి బి ఎస్ సిలేదా 2026 మార్చిలో నిర్వహించిన ఎస్ఎస్సి పరీక్షలకు హాజరైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సంబంధిత గురుకుల విద్యాసంస్థలను లేదా అధికారిక వెబ్సైట్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# 99 రోజుల కార్యాచరణ ప్రగతి ప్రణాళిక పై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 6

గ్రామాల అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి కొత్తగా ఎన్నికైన సర్పంచులు, పాలకవర్గాలతో కలిసి గ్రామాల్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది ఈ నేపథ్యంలో ఈరోజు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్లో అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల అధికారులతో పాటు కొత్తగా ఎన్నికైన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గ్రామాల్లో ఇప్పటికే పరిష్కారమైన



సమస్యలు, ఇంకా పెండింగ్లో ఉన్న సమస్యలపై సమీక్ష చేపట్టారు. ముఖ్యంగా వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు అవసరమైన చోట బోర్లు, మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు అలాగే త్వరలో ప్రారంభం కానున్న రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు విధానంపై కూడా సమగ్రంగా చర్చించారు



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందేలా పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ఎలాంటి లోపం లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# గూడూరు నియోజక వర్గం ఏర్పాటు కై అఖిలపక్ష సమావేశం



**-పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలో ఏర్పాటే ఏకైక లక్ష్యంగా ఉద్యమించాలని జేఏసీ ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం**

**-గూడూరు మండల కేంద్రంలోని 41 గ్రామ పంచాయతీలలో తక్షణమే కమిటీలను ఏర్పాటు చేయాలి**

**-గూడూరు సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కొమరంభీం విగ్రహాలకు జాక్ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల ధారణ**

**-అంబేద్కర్ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ, వినతి పత్రం అందజేత**

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్06.(తెలంగాణ పత్రిక. )

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో, గూడూరు మండల కేంద్రాన్ని నియోజక వర్గంగా ఏర్పాటు చేయాలనే ఏకైక లక్ష్యంతో, పార్టీలకు అతీతంగా గూడూరు నియోజకవర్గ సాధన కమిటీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి, జేఏసీ కమిటీ అధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ అధ్యక్షత వహించారు. తధానంతరం ఆయన మాట్లాడుతూ.. గూడూరు మండలం గతంలో కూడా తాలూకాగా, సమితిగా ఉన్నప్పుడు, నెక్కొండ, చెన్నరావుపేట, ఖానాపురం, ఉమ్మడి కొత్తగూడ, గంగారం మండలాలకు ఇక్కడి నుండి పరిపాలనను సమర్థవంతంగా కొనసాగించిన సందర్భాలుగా కో కొల్లలుగా ఉన్నాయని అన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన అన్ని పార్టీల రాష్ట్ర



జిల్లా మండల గ్రామాల నాయకులు, మాజీ, ప్రస్తుత సర్పంచులు, ప్రజా ప్రతినిధులు అందరూ ముక్తకంఠంతో, ఈ గూడూరు మండల కేంద్రానికి నియోజకవర్గానికి ఉండవలసిన అన్ని హంగులు, హద్దులు, సామాజిక వనరులు, ప్రభుత్వ శాఖల పరంగా కూడా అన్ని కేంద్రీకృతమై ఉన్నాయని, అయినా నేటికీ ఈ గూడూరు మండల కేంద్రం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉండడానికి కారణం ఏమిటో? అది పాలకుల మనస్సాక్షికే వదిలేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అందుకే నేడు డిలిమిటేషన్ పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే కృతనిచ్చేయంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పార్లమెంటులో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించిన సందర్భంగా, ఇప్పటికీ వెనకబాటు తనంతో ఉన్న ఈ గూడూరు మండలాన్ని, ఇప్పటికైనా నూతన నియోజకవర్గంగా ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఈ నియోజకవర్గం ఏర్పాటుతోనైనా గూడూరు మండల కేంద్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి అవకాశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కలిగించాలని, ఈ నియోజక వర్గ ఏర్పాటు కోసం పార్టీలకు అతీతంగా మరో తెలంగాణ ఉద్యమానికైనా సిద్ధం కావాలని, పోరాటాల పోరుగడ్డ, గూడూరు అడ్డాగా పేరును, ఆనాడు నర్సంపేట నియోజకవర్గంలో కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అయామ్ లో గల్లీ నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మాత్రమే కాకుండా, ఢిల్లీ వరకు పేరును గడించిన, పోరాటాల గడ్డ మన గూడూరు అడ్డా, అలాంటి గడ్డలు పుట్టిన మనం నేడు నియోజకవర్గంలో ఏర్పాటు కోసం ఉద్యమాన్ని ఉవ్వెత్తున చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అవసరం అనుకుంటే మరో తెలంగాణ




ఉద్యమంలా ఉద్యమించాలని, దీనికి గూడూరు మండలంలోని ప్రతి ఒక్కరూ పోరాటానికి సిద్ధం కావాలని, పట్టు వీడని విక్రమార్కుని నియోజకవర్గ సిద్ధించే వరకు ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉండాలని, సమావేశంలో పాల్గొన్న వారందరూ గూడూరు మండలంలో ప్రజలను కోరారు. తదానంతరం ప్రధాన కూడలి రహదారి నుండి ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ వరకు వచ్చి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కొమురం భీమ్ విగ్రహాలకు పూలమాలల ధారణ చేసి, 365 జాతీయ రహదారి నుండి స్థానిక తహసీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీగా బయలుదేరి, తహసిల్దార్ నిమ్మతోట నాగ భవాని కి, గూడూరు నియోజకవర్గ సాధన కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల పెద్దలు , విద్యావేత్తలు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు, తదితరులు, పాల్గొన్నారు.

# శిరిసనగండ్ల హుండీ ఆదాయం 15 లక్షల 85 వేల 420 రూపాయల తో పాటు 15 గ్రాముల వెండి

ఏప్రిల్ 6 తెలంగాణ పత్రిక చారకొండ

నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలంలోని శీర్షణగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి సందర్భంగా మార్చి 26వ తారీకు నుండి ఏప్రిల్ 5వ తారీఖు వరకు సిరిసినగండ్ల సీతారామచంద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి . గత సంవత్సరం ఉండి కంటే 3 లక్షల 17,505 రూపాయలు అధికంగా ఎక్కువ ఆదాయం పలికింది. ఈసారి ఉండి ఆదాయం 15 లక్షల 85, 420 రూపాయలు ఉండి ఆదాయం పలికింది. వెండి 15 గ్రాములు, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అధికంగా భక్తులు సీతారామచంద్రస్వామి నీ దర్శించుకుని మొక్కులను నెరవేర్చుకున్నారు అని ఆలయ చైర్మన్ దేరం రామ శర్మ అన్నారు. అలాగే రాము శర్మ మాట్లాడుతూ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని అధిక సంఖ్యలో స్వామివారిని భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి రామ వారి సన్నిధిలో రాత్రిపూట నిదుర చేసి సీతారామచంద్రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కలను తీర్చుకున్నారు. శీర్షణగండ్ల



జాతర ఉత్సవాలకి పోలీస్ అధికారులకు, విద్యుత్ అధికారులకు, రవాణా అధికారులకు, మంచినీటి సౌకర్యం భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూసుకున్న మిషన్ భగీరథ అధికారులకు, బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకున్న ప్రతి డిపార్ట్మెంట్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆలయ చైర్మన్ రామ్ శర్మ.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామ్ శర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ విద్యా దారి, తాసిల్దార్ ఉమా, ఎస్ఐ వీరబాబు, సర్పంచ్ కమెల్ల రామస్వామి, ఉప సర్పంచ్ కళ్ళు సురేందర్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిశుభ్రత ఆహార పదార్థాల గురించి అవగాహన



భిక్కనూరు ,ఏప్రిల్ 06, (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామాలలో పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన సదస్సులను డాక్టర్ ఏమీమ పర్యవేక్షణలో నిర్వహించారు,పరిశుభ్రమైన అలవాట్ల గురించి చేతుల పరిశుభ్రత,శుభ్రమైన నీటిని వాడకం, శుభ్రమైన ఆహారం తయారీ సరైన వంట పద్ధతులు, ఆహార పదార్థాల సరిగ్గా నిలువ చేయడం,వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు,కల్తీ ఆహార పదార్థాల నివారణ ఆహారం వల్ల సంక్రమించే వ్యాధులను వాటిని నివారించడానికి మెరుగైన కుటుంభ ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఇంట్లో పరిశుభ్రమైన పద్ధతులను పాటించమని సూచించారు, అనంతరం మధుమోహ వ్యాధిగ్రస్తులు అధిక రక్తపోటు వ్యాధిగ్రస్తులు తినవలసిన ఆహార పదార్థాల గురించి వివరించారు, ఈ క్రమంలో ఆశా కార్యకర్తలు,ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కు మండల కేంద్రంలో ఘనంగా సన్మానం



భిక్కనూరు, ఏప్రిల్ 06, (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిక్కనూరుమండల కేంద్రానికి చెందిన యువకుడు కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల నియామకమైన గంగల రవీందర్ ముదిరాజ్ ,పట్టణానికి చెందిన యువకులు అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు,ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచేందుకు సమాచారం హక్కు చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తానన్నారు,ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గజ్జె వేణు ముదిరాజ్, బత్తులయాదగిరి, చక్రపాణి, ప్రశాంత్, రాజు, వేణు, బోయినిస్వామి పాల్గొన్నారు.

## కోటగిరిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6.

కోటగిరి మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తొందరపడి దళారులను నమ్మి ప్రైవేటు వ్యక్తులకు వరి ధాన్యాన్ని విక్రయించరాదని రైతులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మద్దతు ధర " ఏ" గ్రేడ్ రకం ధర కింటాకు 2389 రూపాయలు, "బి" గ్రేడ్ రకం ధర కింటాకు 2269 రూపాయలు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కోటగిరి తహశీల్దార్ కాంబ్లే గంగాధర్ ఏఈఓ రేష్మ ఏఎంసి వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు సిద్దు సహకార సంఘ మాజీ డైరెక్టర్ కొయ్యగుర్ శ్రీనివాస్ బీజేపీ సీనియర్ నాయకులు పుల్లెల మోహన్ రావు కూచి శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6

తెలంగాణ జాగృతి సంస్థ నూతన పార్టీగా ఆవిర్భవించబోతున్న సందర్భంగా ఈనెల 25న హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు డి.వీరన్న పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్, పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలలో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్న తరుణంలో ప్రజలకు అండగా





ఉండేందుకు కల్వకుంట్ల కవిత నూతన పార్టీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సబండ వర్గాల ప్రజలకు అండగా నిలబడేందుకు జాగృతి పార్టీ తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి పవన్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ నమ్మి జగదీష్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు లకావత్ సురేష్, జాగృతి జిల్లా నాయకులు వాంకుడోత్ రవి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కిలారు మాధవి, జాగృతి జిల్లా నాయకులు, రాంజీ, సోడియం వెంకట్, నరేష్, వెంకట్ రెడ్డి, విజయ్, ఆదినారాయణ, దుర్గాప్రసాద్, లాలు,రాజమణి రమణ, రామ సీత, లత, లలిత, నరసమ్మ , బుజ్జి, పార్వతి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జెసి చారిటబుల్ ట్రస్ట్, రెండు లక్షల విలువగల 50 స్టీల్ డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేత

తెలంగాణ పత్రిక 06 ఏప్రిల్

ఎస్జెసి చారిటబుల్ ట్రస్ట్, సికింద్రాబాద్ వారు రెండు లక్షల విలువగల 50 స్టీల్ డ్యూయల్ డెస్క్ బెంచీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సరూర్ నగర్ విద్యార్థుల కోసం ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఎస్జెసి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు బూరుగు నాగ శ్రీధర్, సిరీస్ జవ్వాజి, బూరుగు శ్రీ నగేష్, శ్రీనివాస్ సాలికే, రవళి సోమ, ధీరజ్ సరూర్ నగర్ పాఠశాలకు విచ్చేసి విద్యార్థుల సమక్షంలో ప్రధానోపాధ్యాయులు కె.రాములుకు డ్యూయల్ డెస్క్ బెంచీలు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు సూర్యపల్లి ఉమాదేవి, ఎంఇఓ బాసునాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్





వసంత, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, సత్తయ్య, నారాయణ, బాలనరేందర్, కవిత, రాధ, శోభ, వెంకటేశ్, రోజ, భాగ్యమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్జెసి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బూరుగు నాగ శ్రీధర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మీరు చదువుకుంటున్న పాఠశాలకు సమాజ అభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ బెంచీలు మీ తర్వాత వచ్చే మీ తమ్ముళ్ళు చెల్లెళ్ళకు ఉపయోగపడేటట్లు వీటిని కాపాడుకోవాలని విద్యార్థులకు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో సరోజ పావని

మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 6:(తెలంగాణ పత్రిక)

మాడుగులపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. చెరువుపల్లి, ఇందుగుల, గుర్రప్పగూడెం, ఆగమోత్కూర్, పాములపాడు, చిరుమర్తి, గ్రామంలో ఏపిఎం మధుసూదన్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎమ్మార్వో సరోజ పావని సర్పంచ్ ల చేతుల మీదుగా ఐకెపి సెంటర్లను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మార్వో సరోజ పావని మాట్లాడుతూ రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు విక్రయిస్తుందని అన్నారు. రైతులు తమ పండించిన పంటకు కొనుగోలు కేంద్రంలో పోసి అయొక్క ధాన్యాన్ని మ్యాచరు వచ్చే విధంగా ఎండపెట్టి అధికారులకు





సహకరించాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కల్పించిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు సిబ్బందితో కలిసి తూకం యంత్రాలను పరిశీలించి రైతులకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏపిఎమ్ మధుసూదన్, ఆర్ఐ శ్యాంసుందర్, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, రైతులు, హమాలీలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలోఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

కామారెడ్డి, ఏప్రిల్6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం కామారెడ్డి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల తోపాటు గ్రామాలలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు దోమకొండ, సదాశివనగర్, బిక్కనూర్ బీబీపేట రాజంపేట ఎల్లారెడ్డి ఆచారెడ్డి బాన్సువాడ లింగంపేట్ నిజాంసాగర్ జుక్కల్ పిట్లం పాల్వంచ రాజంపేట రామారెడ్డి గాంధారి బిచ్కుంద. మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాంరెడ్డి మండల పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. ప్రతీ గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ చక్రధర్ గౌడ్,రమేష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబెర్ పొలబోయిన సాయిలు,సర్పంచ్ శిరీష రవి, మోహన్ రాజ్, గ్రామ అధ్యక్షులు గంగాధర్, నరేందర్ నారాయణ, బస్వయ్య, సాగర్, నవీన్, ధరంపురి, భాస్కర్, సాయిలు, శ్రీను,సాయి, మహేష్, మధుసూదన్, బీరయ్య, గంగయ్య, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## కులం పేరుతో దూషించిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష జరిమానా

కామారెడ్డి, ఏప్రిల్06,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కులం పేరుతో దూషించిన వ్యక్తికి ఏడాది జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు. ఈ మేరకు నిజామాబాద్ ఎస్సీ, ఎస్టీ కోర్టు నాయమూర్తి శ్రీనివాస్ సోమవారం తీర్పునిచ్చారు. కామారెడ్డి జిల్లారామారెడ్డి మండలం ఉప్పల్వాయి గ్రామానికి చెందిన కొత్తోల్ల అనిల్ అనే యువకుడు 2021 జనవరి 26 న గ్రామ శివారులోని హాస్టల్ వద్ద కల్వర్టుపై స్నేహితులతో మాట్లాడుతూ ఉన్నాడు. ఆ సమయంలో అదే గ్రామానికి ఎండీ రఫీ అనే వ్యక్తి బైక్పై అనిల్ వద్ద ఆగి సర్పంచ్ ఫోన్ నంబర్ అడిగాడు. అయితే ఫోన్ నంబర్ తప్పుగా డయల్ చేయడంతో నంబర్ కలవలేదు. దాంతో కోపంతో ఊగిపోయిన రఫీ అనిల్ను కులం పేరుతో దూషిస్తూ దాడికి దిగాడు. మరుసటి రోజు రామారెడ్డి పోలీసులకు అనిల్ ఫిర్యాదు చేశాడు. విచారణ జరిపిన పోలీసులు సాక్ష్యాధారాలు సేకరించి నిజామాబాద్ కోర్టులో సమర్పించారు. పరిశీలించిన న్యాయమూర్తి రఫీకి ఏడాది జైలుశిక్ష, రూ.2,700 జరిమానా విధిస్తు తీర్పునిచ్చారు.

## రుద్రూర్ లో 47వ భారతీయ జనతా పార్టీకి ఆవిర్భవ దినోత్సవం



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6.

బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూర్ మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. వారసత్వ రాజకీయాలు బిజెపి పార్టీలో ఉండవన్నారు. కష్టపడిన కార్యకర్తలను కడుపున పెట్టుకునే ఏకైక పార్టీ బిజెపి పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, మండల సీనియర్ నాయకులు తోటశంకర్, కటికరామరాజు, బోజిగొండ అనిల్, సతీష్ గౌడ్, పార్వతి మురళి, చిదురా మహిపాల్ గారు ,బేగరిశివప్రసాద్, కుర్లెపు గంగాధర్, రేపల్లి సాయిప్రసాద్, ధర్మవరం వెంకటేష్, శ్రీనివాస్, తెల్లరవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డపట్టణ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది

-మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఉమారాణి

కామారెడ్డి, ఏప్రిల్ 06,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



లంగాణ ప్రభుత్వం కామారెడ్డి మున్సిపాలిటీ పన్ను చెల్లింపుదారుల కోసం ఒక గొప్ప అవకాశాన్ని తీసుకువచ్చిందని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఉమారాణి సోమవారంతెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లించినట్లయితే, మీకు పన్నులో 5 శాతం రాయితీ లభిస్తుంది. మీరు మున్సిపల్ ఆఫీస్కు రానవసరం లేకుండానే క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ లేదా యూపీఐ ద్వారా ఆన్లైన్లో సులభంగా పన్ను చెల్లించవచ్చు కాబట్టి ఆఖరి నిమిషం వరకు వేచి చూడకుండా, ఈ ఏప్రిల్ 30 లోపే మీ పన్ను చెల్లించి రాయితీని పొందండి. మన కామారెడ్డి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ కోరారు.

# సిటిజన్ సెంట్రిక్ సెంట్రిక్ అప్రోచ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ఎస్ఐ వీరబాబు

తెలంగాణ పత్రిక చారకొండ ఏప్రిల్ 6



తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ డిపార్ట్మెంట్ ప్రవేశపెట్టిన సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్ విధానాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల ఎస్ఐ వీరబాబు అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఎస్ఐ వీరబాబు మాట్లాడారు. ఈ కొత్త విధానం ద్వారా బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్ కు రాకున్న వాళ్లకు నచ్చిన ప్రదేశంలో లేదా వారి ఇంటి వద్ద నుంచి ఫిర్యాదులు ఇవ్వడానికి పోలీసులను కోరితే బాధితుల వద్దకే పోలీసు అధికారులు వచ్చి ఫిర్యాదులను స్వీకరించి కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ కాపీని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా లైంగిక దాడులు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు, దాడులు చేయడం, చిన్నపిల్లలు, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, అట్రాసిటీ కేసులు, వికలాంగులు, మహిళలు ఎవరైనా నేరం గురించి పోలీస్ స్టేషన్ కు రాలేని వారు 100 డయల్ చేయాలని సూచించారు. ఈ కొత్త విధానాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎస్ఐ వీరబాబు కోరారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో స్థానిక కమిటీ సమక్షంలో పౌష్టికాహారం పంపిణీ

తెలంగాణ పత్రిక/దమ్మపేట, (ఏప్రిల్ 06)



దమ్మపేట పంచాయితీ పరిధిలో గల పలు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కమిటీ సభ్యుల సమక్షంలో సోమవారం బాలింతలకు, యుక్తవయసు బాలికలకు స్థానిక కమిటీ సభ్యుల సమక్షంలో లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. పిల్లల బరువులు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఫేస్ రికగ్నిజేషన్ ద్వారా లబ్ధిదారులకు హాజరు తదనుగుణంగా పౌష్టికాహారం పంపిణీ జరగనున్నది అని, ప్రతీ నెల 10వ తేదీ లోపు అంగన్వాడి కేంద్రంకి వచ్చి లబ్ధిదారులు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భిణులు, బాలింతలు, పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్ఠికాహారం పంపిణీ, ప్రీ స్కూల్ సమర్థంగా పని చేయడానికి ప్రభుత్వం స్థానిక కమిటీల పర్యవేక్షణ పెట్టింది అన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి, కొత్తపేట ఎం.పి.పి.ఎస్ టీచర్, అంగన్వాడీ టీచర్లు పాశం శాంతి కుమారి, గోళ్ళ సీతారావమ్మ, బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్ 06.(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని అయోధ్యాపురం లో, గ్రామ పార్టీ అధ్యక్షుడు బూరుగు సాయికుమార్ గౌడ్ పార్టీ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 1980 ఏప్రిల్ 6 తారీకునా కొద్ది మందితో ఏర్పడిన పార్టీ, నేడు దేశంలో ఒక బలమైన శక్తిగా ఎదిగిందని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారం లోకి వస్తుందని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల ప్రధాన కార్యదర్శి ముత్యం సురేష్ గౌడ్, వార్డు సభ్యులు పర్వతం భాగ్యమ్మ శంకరాచారి, నాయకులు పొగాకు వెంకటేశ్వర్లు గౌడ్, ముత్యం సుధాకర్ గౌడ్, భీమగాని యాదగిరి గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు పూజరీ అఖిల్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తుల యశ్వంత్, లక్కాకుల ప్రశాంత్, గంధసిరి దిలీప్ గౌడ్, అనపురపు శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# కల్వరి టెంపుల్ లో  ఘనంగా జరిగిన ఈస్టర్ వేడుకలు

హుజురాబాద్:ప్రతినిధి/ఏప్రిల్ 6.తెలంగాణ పత్రిక

హుజురాబాద్ మండలము లోని కల్వరి టెంపుల్ రంగాపూర్ లో స్థానిక సంఘ కాపరి పాస్టర్ నెల్సన్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బండ రమేష్ చక్కగా స్తుతి గీతాలను నడిపించారు. ఈ వేడుకలకు ఉదయం నుండే క్రైస్తవులు నూతన వస్త్రాలతో మందిరానికి చేరుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ హోసన్నా మినిస్ట్రీస్ నుండి రెవ డి. రవీందర్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ల శేఖర్ హాజరైనారు. తన జీవితములో యేసయ్య చేసిన అద్భుతాలను శేఖర్ కన్నీటితో సాక్షమిచ్చారు. వారి సాక్ష్యం విన్న సంఘ సభ్యులు కంటతడితో దేవునిని మహిమపరిచారు. అనంతరం దైవజనులు రవీందర్ స్తుతి ఆరాధన ద్వారా అనేక కన్నీటి పాటలతో సంఘ సభ్యులను ఉత్సాహ పరిచారు. చక్కని దైవ సందేశం అందించారు. అనంతరం సంఘ సభ్యులు బొడ్డు మొగిలి - పూల దంపతులు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను ఫాదర్ నెల్సన్ - సుదిన దంపతుల తో పాటు అతిథులు కలిసి కేక్ కట్ చేసి అందరికీ



పంచిపెట్టారు. గుడ్ ఫ్రైడే నుండి ఈస్టర్ వరకు 40 రోజులు ఉపవాసము ఉన్న సందర్భంగా సభ్యులైనటువంటి బండ రమేష్ -మాధవి దంపతులు హాజరైన పతి ఒక్కరికి చక్కని ప్రేమ విందును ఏర్పాటు చేశారు. గొప్ప సేవా కార్యక్రమాలు చేస్తున్న ఫాదర్ నెల్సన్ సుదిన దంపతులను, అతిథులను , కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన వారికి, మరియు స్టూడెంట్ ఐ ఉండి 40 రోజులు ఉపవాసము ఉన్నందువల్ల బొడ్డు కిరణ్ తేజ్ తో సహా ఘనంగా సన్మానం చేశారు. అనంతరం దైవజనులు అందరికీ ప్రత్యేక ప్రార్థన లు చేసి దేవుని ఆశీర్వాదాలను అందించి ముగించారు.

# ప్రజలకు అందించిన నిర్విరామ సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-దీర్ఘకాలంగా ప్రభుత్వ సేవలు అందించి రిటైర్ అయిన వారికి ఘనంగా వీడ్కోలు

-మార్చి మాసంలో (8) మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ -06

ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించి, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్చి నెలలో పదవీ విరమణ పొందిన (8) మంది ఉద్యోగుల కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొని ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఖమ్మం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన బి. అరుణ్ కుమార్, మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన బి. జయదాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిపిఎంఓగా



పని చేసిన ఎండి. అఫ్జల్ మియా, ఎంపిహెచ్ఈఓ గా పనిచేసిన ఎంవి. నరసింహా రావు, ట్రైబల్ శాఖ పరిధిలో హెచ్ పిగా పని చేసిన ఎస్.కే. ఆసిఫ్ మియా, హౌసింగ్ శాఖ కొణిజెర్ల ఏఈ గా పని చేసిన ఐ. ఉమేశ్వర్, రఘునాథ పాలెం తహసిల్దార్ కార్యాలయం లో చైన్ మ్యాన్ గా పనిచేసిన డి. అమృతమ్మ, ఎస్సి సంక్షేమ శాఖ పరిధిలో ఓఎస్ గా పని చేసిన డి. ఎలిశమ్మ పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35



సంవత్సరాల పాటు ప్రజలకు సేవలు నిర్విరామంగా అందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులు ఏప్రిల్ 18న ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి

-డాక్టర్ శీలం పాపారావు ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు

ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 6 తెలంగాణ పత్రిక

ఖమ్మం నగరం : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారుకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ శీలం పాపారావు డిమాండ్ చేశారు. ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ శీలం పాపారావు కు ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా కన్వీనర్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ, మీడియా కన్వీనర్ మంద వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మలిదశ ఉద్యమంలో ఉద్యమకారులే కీలకమని రాష్ట్ర సాధన కోసం అనేక కేసులు ఎదుర్కొని కేసుల పాలై జైలు జీవితాలు గడిపిన ఉద్యమ కారుల పోరాట ఫలితంగా వచ్చిన తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారులను



విస్మరించడంతో గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శి స్తోందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 18న తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమ కారులు ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని ఉద్యమ



కారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పగడాల నరేందర్, శింగు, మొగిలి నాగేశ్వరరావు, కొమ్ము ఉపేందర్, నాగసాయి, బట్టు నాగేందర్, నర్సింహారావు, ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి, కొమ్ము లక్ష్మి, పసుపులేటి సోవమ్మ, నిమ్మతోట రోజా, బొడ్డు గ్లోరీ, దురిసెట్టి స్వప్న తదితరులు పాల్గొన్నారు

# పీపుల్స్ మార్చ్ మూడేళ్ల సభకు ఖమ్మం నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



-భట్టి పాదయాత్ర తెలంగాణ రాజకీయాల్లో చారిత్రాత్మకం

-నూతి సత్యనారాయణ గౌడ్

ఏప్రిల్ 6 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పిప్పిరిలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, ఆ సభకు హాజరయ్యేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కూడా శ్రేణులతో కలిసి సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ



గౌడ్ మాట్లాడుతూ, 2023 మార్చి 16న ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందన్నారు. 108 రోజుల పాటు 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాల మీదుగా 1362 కిలోమీటర్ల మేర మండుటెండలోనూ, అకాల వర్షాల మధ్యనూ భట్టి విక్రమార్క సాగించిన ఈ పాదయాత్ర ప్రజల్లో విశేష ఆదరణ పొందిందన్నారు. ఆరోగ్యం క్షీణించినా లెక్కచేయకుండా, అప్పటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో భట్టి చూపిన దీక్ష, పోరాటస్ఫూర్తి ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే ఈ పాదయాత్ర 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నింపి, క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఊపిరి పోసిందన్నారు. ఒక సైనికుడు యుద్ధరంగంలోకి దిగిన ధైర్యంతో భట్టి విక్రమార్క ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్‌కు మళ్లీ ప్రజా మద్దతు తెచ్చిన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ఈ సభ కూడా అదే పోరాట



స్ఫూర్తిని మరోసారి గుర్తు చేసే వేదికగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, కూరపాటి కిషోర్, యువజన కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు వేజండ్ల సాయి కుమార్, మొక్క శేఖర్ గౌడ్, భానోత్ బాలాజీ నాయక్, కోసూరి శ్రీనివాస్, నూతి వెంకటేశ్వరరావు, మూడుముంతల గంగరాజు యాదవ్, బాబు జానీ, గజ్జి సూర్యనారాయణ, గుమ్మా రోశయ్య, వేల్పుల మురళి, శేఖర్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బోయిన వేణు, రాజీవ్ గాంధీ, గోపాల రావు, పెరుగు ప్రసాద్, పోతురాజు సురేష్, ప్రసాద్, కేతేపల్లి నాగేశ్వరరావు, గుడివాడ వెంకటేశ్వర్లు, చింతల రామకృష్ణ, రాము, కోటేశ్వర రావు,కృష్ణారావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కామారెడ్డి, ఏప్రిల్6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ షేక్ ఉమర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు.రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు.ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి ఓపీఎంఎస్ చేసి డబ్బులు వచ్చే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి,సీసీ ప్రతాప్,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుడు కంచ సునీల్ కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయం అందజేత

-మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం తరుపున  ఈగ మల్లేశం ఆధ్వర్యంలో



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల 06(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, సోమవారం రోజున మహబూబాబాద్ కురుమ సంఘం ఆధ్వర్యంలో, గాజుల గట్టు నివాసి అయిన కుర్మ బిడ్డ కంచ సునీల్ గొర్ల కాపరి గత నెలలో ఊర చెరువులో  పడి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈరోజు నాగోల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కురుమ సంఘ జనరల్ బాడీ సమావేశానికి, మానుకోట జిల్లా తరఫున కుల సభ్యులు మరియు జిల్లా అధ్యక్షుల, రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో పాల్గొని, వారి కుటుంబానికి రూపాయలు 50,000/ ఆర్థిక సహాయంగా, ఎగ మల్లేశం ద్వారా మానుకోట కురుమ సంఘం తరఫున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర నాయకులు అరుణ్ కుమార్, క్యామ మల్లేశం, దయ్యాల శ్రీనివాస్ తెలంగాణ కురుమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ వివిధ నాయకులకు మానుకోట కురుమ సంఘం తరఫున పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

# హంగర్గలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ ఉదయ్ భాస్కర్



పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6

పోతంగల్  మండలంలోని హంగర్గ గ్రామంలో విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వమే ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ నీరడి ఉదయభాస్కర్ ప్రారంభించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తొందరపడి దళారులను నమ్మి ప్రైవేటు వ్యక్తులకు వరి ధాన్యాన్ని విక్రయించరాదని రైతులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మద్దతు ధర “ ఏ” గ్రేడ్ రకం ధర కింటాకు 2389 రూపాయలు, “బి” గ్రేడ్ రకం ధర కింటాకు 2269 రూపాయలు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీరు గంగాధర్ మాజీ ఏఎంసీ చైర్మన్ గంగాధర్ మాజీ సొసైటీ ఉపాధ్యక్షులు విజయ్ పటేల్ సీఈవో శివాజీ  గ్రామపంచాయతీ కార్యదర్శి గంగారం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై జిల్లా సిసిఎస్ పోలీసుల దాడి

-12 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం



కామారెడ్డి , ఏప్రిల్ 06, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో జిల్లా సి.సి.ఎస్ పోలీస్ బృందం విశ్వసనీయ సమాచారంతో నిర్వహించిన దాడిలో రేషన్ బియ్యం అక్రమ నిల్వను గుర్తించి స్వాధీనం చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో షేక్ ఆధిల్ పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నాడనే సమాచారం అందడంతో సి.సి.ఎస్ పోలీసులు వెంటనే దాడి నిర్వహించారు. ఈ దాడిలో సుమారు 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితుడిపై కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.




## యువతకు మత్తు పదార్థాలు అమ్మరాదు

-కోటగిరి ఎస్సై సునీల్

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6 .

కోటగిరి మండల కేంద్రంలోని 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఉమ్మడి మండలాలు పోతంగల్ కోటగిరి గ్రామాలలో ప్రతి షాపు నందు తనిఖీ చేసి 21 ఏళ్లలోపు ఉన్న యువతకు గుట్కా సిగరెట్ బీడీ అమ్మిన వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోబడునని దుకాణ యజమానులకు హెచ్చరించారు. దుకాణ యజమానులకు మత్తు పదార్థాలను 21 ఏళ్ల యువకులకు విక్రయించవద్దని వారికి సూచించారు. ప్రతి షాప్ వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఎస్సై సునీల్ కానిస్టేబుల్ సంతోష్ అలీ పోలీస్ సిబ్బంది దుకాణ యజమానుదారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణకు అడ్డుగా ఉంటే మహనీయుల విగ్రహాలను తొలగించకూడదు

-రోడ్డుకు అడ్డం వచ్చే రాజకీయ నాయకులవి తొలగించండి
-మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.కి, అధికారులకు విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 6: (తెలంగాణ పత్రిక): -

మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ అధికంగా ఉందని రోడ్డు విస్తరణలో భాగంగా సాగర్ రోడ్డులో గల మహనీయుల విగ్రహాలను తొలగించవద్దని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి మరియు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ రోడ్ల విస్తరణ ఇతర కారణాలతో మహనీయుల విగ్రహాలను తొలగించడం అంటే వారి యొక్క ఆశయాలను మనం సమాధి చేయడమే అవుతుందన్నారు. తప్పనిసరైతే మహనీయులు, చారిత్రక నేపథ్యం ఉన్న విగ్రహాలను ఉంచి రాజకీయ నాయకుల విగ్రహాలను తొలగించండి అని లింగంగౌడ్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, దోనేటి శేఖర్ నక్క నాగరాజు మహేష్ వంశీ బొమ్మకంటి హరి శ్రీనివాస్ యాదవ్, రాంబాబు, అంజి యాదవ్, సతీష్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయాల్లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







-ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలతో హెల్త్ కార్డు రూపొందించాలి
-విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించాలి
-ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఏప్రిల్ 06, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

విద్యా సంస్థలలో చదివే ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి హెల్త్ కార్డు రూపొందించే విధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలలో తిరుగుతూ మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్లను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం సోమవారం విద్యార్థు లకు అందించడానికి సిద్ధం చేస్తున్న అన్నం, కూరలను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టాలని, కావాలసిన ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందించాలని, మంజూరైన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ప్రతివారం తమ పరిధిలో ఉన్న కేజీబీవీ, గురుకులం, ప్రభుత్వ విద్యా సంస్థలను తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులు, భోజన నాణ్యత పర్యవేక్షించాలని అన్నారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలను ఆర్.బీ.ఎస్.కే. ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి డిజిటల్ హెల్త్ కార్డు అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గురుకులంలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించాలన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారని వివరించారు. వంట సిబ్బంది శుభ్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వం అమలు చేసే మెనూ ప్రణాళిక పద్ధతులు ద్వారా భోజన నాణ్యతను మరింత మెరుగుపరచాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తూ పదవతరగతి పరీక్షలలో వందశాతం ఫలితాలు వచ్చే విధంగా చొరవ చూపాలని, ప్రత్యేక విద్యా క్లాసుల ద్వారా శిక్షణ ఇస్తూ పోటీ ప్రవేశ పరీక్షలకు కూడా విద్యార్థులను సన్నద్ధం చేసి వాటిలో మంచి ర్యాంకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలతో పాటు మరుగుదొడ్లు ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధులతో కేటాయించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ, ఖమ్మం రూరల్ కెజిబివి స్పెషలాఫీసర్ ఆసియా బేగం, విద్యాశాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులపై పశువులు.. సుప్రీంకోర్టు ఆగ్రహం

ఏప్రిల్ 06, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై పశువులు తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్న అంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనల వల్ల వాహనదారులు, మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని పేర్కొంటూ కేంద్రం, రాష్ట్రాలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జాతీయ రహదారులపై పశువులు.. సుప్రీంకోర్టు ఆగ్రహ దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై పశు వులు తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్న అంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనల వల్ల వాహనదారులు, మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని పేర్కొంటూ కేంద్రం, రాష్ట్రాలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జాతీయ రహదారుల భద్రతపై ఆందోళన దేశంలోని ప్రధాన రహదారులపై పశువులు నిర్బంధం లేకుండా సంచరిస్తుండటం తీవ్ర ప్రమాదాలకు దారి తీస్తోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. రహదారులపై అకస్మాత్తుగా పశు వులు రావడం వల్ల వాహనదారులు నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొంది. ఈ ప్రమాదాల్లో కేవలం మనుషులు మాత్రమే కాదు, మూగజీవాలు కూడా ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. కేంద్రం, రాష్ట్రాలకు నోటీసులు ఈ సమస్యపై స్పందిస్తూ నాలుగు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. జాతీయ రహదారులపై పశువుల చొరబాటును ఎలా నియంత్రించాలన్న దానిపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను అందించాలని



ఆదేశించింది. ధర్మాసనం కీలక వ్యాఖ్యలు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి కీలక వ్యాఖ్యలు చేసింది. పశువుల నియంత్రణలో ప్రభుత్వాల వైఫల్యం కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని పేర్కొంది. ప్రజల ప్రాణ భద్రతకు ఇది పెద్ద సవాలుగా మారిందని వెల్లడించింది. జాతీయ మార్గదర్శకాల అవసరం పిటిషనర్ తరపున న్యాయస్థానానికి సమర్పించిన వాదనల్లో జాతీయ స్థాయిలో మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. పశువులు, ఇతర జంతువులు రహదారులపైకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, వేగవంతమైన మార్గాల్లో కంచెలు ఏర్పాటు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. బాధితులకు పరిహారం డిమాండ్ పశువుల కారణంగా జరిగే ప్రమాదాల్లో గాయపడిన లేదా ప్రాణాలు కోల్పోయిన బాధితులకు తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. ఈ అంశంపై స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. జాతీయ రహదారుల భద్రతపై సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన ఆందోళనతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పశువుల నియంత్రణపై కఠిన నిర్ణయాలు తీసుకుంటే ప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

-బిజెపిమండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్

ఏప్రిల్ 06, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తిరుమలాయపాలెం మండలం లో కాకరవాయి సుబ్లేడు బచ్చోడు పాతర్లపాడు ఆయా గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ 46వ దినోత్సవ వేడుకలు సందర్భంగా బిజెపి జెండాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ నెలలో స్థాపించబడిన బిజెపి పార్టీ అటల్ బీహార్ వాజ్ పేయి ఎల్ కె అద్వానీ లాంటి మహోన్నత వ్యక్తుల సారధ్యంలో ఏర్పాటైన బిజెపి భారతదేశం లోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా విస్తరించిందని ఆయన తెలిపారు భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా దేశ ప్రజలకు ముఖ్యంగా పార్టీ కార్యకర్తలకు నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రెండు సీట్ల నుండి ప్రారంభమైన ప్రస్థానం దేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించి నాలుగు పర్యాయాలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వాన్ని నడిపి 19 రాష్ట్రాలు 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా మూల సిద్ధాంతం అయినా ఏకాత్మతా మానవతావాదం, సాంస్కృతిక జాతీయ వాదం, ప్రజాస్వామ్యం, సబ్కాసాత్''సబ్కా విశ్వాస్'' సబ్కా వికాస్ సబ్కా ప్రాయాస్ "దేశ ప్రయోజనాలే పరమావధిగా, 'సేవయే పరమోధర్మం' అనే నినాదంతో ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. కార్యకర్తలు పార్టీ పునాదులు బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్త కృషి వెలకట్టలేనిది. మీ నిస్వార్ధ సేవలే పార్టీని ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాయి. అంత్యోదయ (చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందడం) లక్ష్యంతో, నవ భారత నిర్మాణంలో వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములవుతున్న అందరికీ నేడు ప్రతి ఒక్కరికి గర్వకారణం. అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం



లో గుండా గోవర్ధన్ దార మల్ల ఉపేందర్ ధర్మపురి సతీష్ దోసపాటి ఉపేందర్ భద్రం బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలి

# వార్డ్ కౌన్సిలర్ పెడకంటి కృష్ణయ్య (ఆర్.కె)



ఏప్రిల్ 6:(తెలంగాణ పత్రిక)

కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల ఏర్పాటు చేసిన పార్టీ ప్రెస్ మీట్‌తో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ 18వ వార్డ్ కౌన్సిలర్ పెడకంటి కృష్ణయ్య (ఆర్.కె) సోమవారం సబ్ కలెక్టర్‌ను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజా సేవలకు కేటాయించిన మున్సిపల్ కార్యాలయాన్ని రాజకీయ కార్యకలాపాలకు వేదికగా ఉపయోగించడం గురించి అభ్యంతరం వ్యక్తం చేశారు. మార్చి 31, 2026న సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ విమర్శలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అలాగే "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ పాటించకపోవడం బాధాకరమని తెలిపారు. మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యే ఫోటోలు మాత్రమే ఏర్పాటు చేసి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఫోటోలు లేకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్వహించే కార్యక్రమాల్లో నిష్పాక్షికతగా ఉండాల్సిన అవసరం ఉందని, అయితే ఇటువంటి ప్రోటోకాల్ ఉల్లంఘనలు ప్రజల్లో తప్పుడు సంకేతం తీసుకెళ్లే ప్రమాదం ఉందని ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని సబ్ కలెక్టర్‌ను కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ సమస్య చెప్పిన గంటలోపే దగ్గరుండి చేపించిన సురేష్ నాయక్







ఏప్రిల్ 6:(తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు ఆటోనగర్ లో నిన్న రాత్రి 10 గంటల సమయం లో వేలాడుతున్న సర్వీస్ వైర్ లని గుర్తు తెలియని వాహనం తెంపుకుంటూ వెళ్ళటం వళ్ళ షాపుల మీద మరియు కొన్ని షాప్ ల ముందు పడిపోయి రాత్రి నుండి ఆటోనగర్ సగభాగనికి కరెంటు అనేది లేకుండా పోయి స్థానికులు మరియు ఆటోనగర్ లో దుకాణాల యజమానులు చాలా ఇబ్బంది కి గురి అయి అట్టి విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి గంట లోపు సమస్యను పరిష్కరించారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఈ ఆటోనగర్ వాసులకి దుకాణ యజమానులకి అండగా వుంటా అని భరోసా ఇచ్చారు.

# అపూర్వ కాలనీలో రూ.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

# పనులతోనే మార్పు తీసుకువస్తాం ఎమ్మెల్యే నాయిని



తెలంగాణ పత్రిక వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో 6 ఏప్రిల్

ప్రజా పాలనలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ రోజు 54వ డివిజన్ పరిధిలోని అపూర్వ కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అపూర్వ కాలనీ అభివృద్ధికి కొంత నిధులు కేటాయించామని గుర్తు చేశారు. స్థానికంగా ప్రతి కాలనీ అభివృద్ధే తన లక్ష్యమని, రానున్న రోజుల్లో ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రాధాన్యత ఆధారంగా అభివృద్ధి పనులను వేగవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేసిన ఆయన, గత 10 ఏళ్లలో ఈ ప్రాంతం వెనుకబాటుతనానికి గురైన విషయాన్ని గుర్తుచేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న 5 ఏళ్లలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, మళ్లీ ఎన్నికల సమయానికి ప్రజల ముందుకు వస్తానని హామీ ఇచ్చారు. గత పాలకుల హయాంలో శంకుస్థాపనలు చేసి పనులు నిలిపివేసే పరిస్థితి లేదని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం పనులు పూర్తి చేస్తేనే మళ్లీ ఓటు అడుగుతామని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఉదయం నియోజకవర్గంలో జరుగుతున్న, జరగాల్సిన, జరగబోయే అభివృద్ధి పనులపై సమీక్షలు నిర్వహిస్తూ, రోజుకు కనీసం రెండు డివిజన్లలో పర్యటించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గడిచిన రెండేళ్లలో ప్రధాన సమస్యలపై దృష్టి సారించి గణనీయమైన పురోగతి సాధించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ప్రతిధ్వనించిన గౌరవ క్షణం "దళితరత్న" అవార్డుతో కోటపాటి రుక్మారావు కి ఘన సత్కారం



-విద్యాభివృద్ధి సామాజిక సేవకు గుర్తింపు

ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 6 తెలంగాణ పత్రిక

ఖమ్మం జిల్లా: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రసిద్ధ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యాభివృద్ధి సమాజ సేవలో విశేష కృషి చేసి, దళితుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న కోటపాటి రుక్మారావు కి ప్రతిష్టాత్మక "దళితరత్న అవార్డు" ప్రదానం చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి. శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, సామాజిక చైతన్యం యువతలో విలువల పెంపుదల వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారికి దళితరత్న అవార్డు ప్రదానం చేయడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కో కన్వీనర్ దొమ్మాటి సుదర్శన్ బాబు మాట్లాడుతూ కోటపాటి రుక్మారావు గత 15 సంవత్సరాలుగా దళితుల విద్యా అభివృద్ధి హాస్టల్ విద్యార్థుల సంక్షేమం సామాజిక అవగాహన కార్యక్రమాలు యువతకు మార్గనిర్దేశం వంటి పలు రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు గుర్తింపు పొందుతూ ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. అవార్డు స్వీకరించిన అనంతరం రుక్మారావు మాట్లాడుతూ ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను కలిగించిందని భవిష్యత్తులో కూడా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం మరియు సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని సమ సమాజ స్థాపన కోసం నా వంతుగా కృషి చేస్తానని పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సామాజిక సేవకు అంకితం అవుతానని విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ



కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ పి. శ్రీనివాసరావు, సూపర్నెంట్స్ అలీముద్దీన్, బాలసానిరెడ్డి, ఏ ఎస్ సి డి ఓ మోహన్, కళ్యాణ్, అల్లిబిల్లి మహేందర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, కరెన్సీ పై బిఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ జెర్రిపోతుల పరుశురాం, పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. దళితరత్న అవార్డు అందుకోవడం పట్ల వివిధ వర్గాల నుండి రుక్మారావు కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

## గ్యారకుంటపాలెం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిడి శేఖర్ రెడ్డి



మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 6:(తెలంగాణ పత్రిక)

మాడుగుల పల్లి మండలంలోని గ్యారకుంటపాలెం గ్రామంలో ఏపిఎం మధుసూదన్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం పిడి శేఖర్ రెడ్డి ఎమ్మార్వో సరోజ పావని సర్పంచి కృపాకర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. అనంతరం పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు విక్రయిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కల్పించిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు అందరూ కలిసి తూకం యంత్రాలను పరిశీలించి రైతులకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈయొక్క కార్యక్రమంలో ఏపిఎమ్ మధుసూదన్, ఆర్ఐ శ్యాంసుందర్, రైతులు, హమాలీలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ

- శంకుస్థాపన చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి
- కైకొండాయిగూడెంలో ఆధ్యాత్మిక కోలాహలం



ఏప్రిల్ 6:(తెలంగాణ పత్రిక)

ఖమ్మం కల్చరల్ : ఖమ్మం నగరం ఒకటో డివిజన్ కైకొండాయిగూడెంలో వెలిసిన ముత్యాలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు. ప్రముఖ వేద పండితుడు బాదంపూడి రామలింగేశ్వర శర్మ పర్యవేక్షణలో గణపతి పూజ, పుణ్యాహవాచనం తదితర క్రతువులను వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం నిర్విఘ్నంగా పూర్తి కావాలని, ఈ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పురోహితులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగటి శ్రీను, నాగటి ఉపేందర్, తుళ్లూరి మాధవరావు - కోటేశ్వరి దంపతులు, మద్దినేని ప్రసాద్, ఆళ్ల రమేష్, గద్దల నాగేశ్వరరావు, గద్దల చిన్నప్ప, తుళ్లూరి కృష్ణయ్య, కొల్లు వెంకటేశ్వర్లు, పందుల తిరుపతిరావు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ జరిగింది.

## ప్రజావాణి కార్యక్రమం లో నయాబ్ తహసీల్దార్ కి వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు



ఏప్రిల్ 6:(తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు లో వున్న పలు సమస్యలు గురించి ఈ రోజు ఖమ్మం రూరల్ మండల రెవిన్యూ కార్యాలయం లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమం లో నయాబ్ తహసీల్దార్ కి వినతి పత్రం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వినతిపత్రం ను పరిశీలించి వెంటనే సమస్యలను పరిష్కరిస్తాం అని తెలిపిన అధికారులు. ఈ సందర్భంగా వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కొట్టం రంజిత్ రెడ్డి, రువ్వా ప్రసాద్, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో 'ఈట్ రైట్ వాక్' ర్యాలీ ఆహార భద్రతపై విస్తృత అవగాహన



తెలంగాణ పత్రిక వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో 6 ఏప్రిల్

'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో సోమవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'EAT RIGHT WALK' (ఆహార భద్రతపై ప్రత్యేక దినం) కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా పబ్లిక్ గార్డెన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి, ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆహార భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రమైన మరియు నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు ప్రజల ఆరోగ్య రక్షణకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## అశోక కాలనీలో ఆలయ నిర్మాణానికి శ్రీకారం భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని దంపతులు



తెలంగాణ పత్రిక వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో 6 ఏప్రిల్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 57వ డివిజన్ పరిధిలోని అశోక కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సతీమణితో నాయిని నీలిమ రెడ్డి తో కలిసి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాలనీ పెద్దలు, భక్తులు ఏకమై, ఆత్మీయతతో ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి అనుగ్రహంతో కాలనీ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ గేటు పగలగొట్టుని దూసుకు పోయిన కారు



తెలంగాణ పత్రిక్ష ఏప్రిల్ 06

ఢిల్లీ అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం మధ్యాహ్నం భద్రతా ఉల్లంఘన జరిగింది. మధ్యాహ్నం సుమారు 2 గంటలకు, వీఐపీ ప్రవేశ ద్వారమైన గేట్ నెం. 2 వద్ద ఉన్న బారికేడ్‌ను యూపీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ఉన్న కారు ఒకటి ఛేదించుకుని లోపలికి ప్రవేశించింది. ఆ కారు డ్రైవర్ మాస్క్ ధరించి ఉన్నాడు. అధికారుల కథనం ప్రకారం, డ్రైవర్ నేరుగా అసెంబ్లీ స్పీకర్ విజయేంద్ర గుప్తా కార్యాలయం వద్దకు వెళ్లి, వరండా దగ్గర పూలగుత్తిని ఉంచి, కారుతో సహా అక్కడి నుంచి పారిపోయాడు. ఘటన జరిగిన అనంతరం ఢిల్లీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కారు కోసం గాలింపు కొనసాగుతోంది. గేట్ నెం. 2 వద్ద ఇప్పుడు సీఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. ఇటీవల అసెంబ్లీకి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీ పోలీసులు సీసీటీవీ ఫుటేజీని పరిశీలించడం ప్రారంభించారు మరియు దాని ఆధారంగా డ్రైవర్, కారు కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన తీవ్రమైన భద్రతా ఆందోళనలను రేకెత్తించిందని, దీనిని భారీ భద్రతా ఉల్లంఘనగా పరిగణిస్తున్నామని అధికారులు తెలిపారు.

# రెండు లక్షల మందితో రైతుల మహా గర్జన సమర భేరి

-పోలాడి రామారావు

తెలంగాణ పత్రిక హుజురాబాద్:ప్రతినిధి/ఏప్రిల్ 6.

హామీల అమలులో నిర్లక్ష్యం ఎందుకు. డిమాండ్ల సాధనకు రైతు ప్రజాసంఘాల ఐకాస కరీంనగర్ లో ఈ నెల 28 న రెండు లక్షల మందితో రైతుల మహా గర్జన సమర భేరి. రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు. రైతు మహాగర్జనకు రావాలని హుజురాబాద్ ఎం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డి కి వినతి. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో ఎందుకు నిర్లక్ష్యం చూపుతుంది .అన్న దాతలకు విద్యార్థులకు వివిధ వర్గాల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదు అని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ప్రశ్నించారు . ఈనెల 28 న కరీంనగర్ లో రెండు లక్షల మందితో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి రైతుల మహా గర్జన సమర భేరి సభకు హాజరు కావాలని కోరుతూ ప్రజా సంఘాల ఐకాస నాయకుల తో కలిసి సోమవారం హుజురాబాద్ ఎం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయం లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలాడి రామారావు ఆహ్వాన పత్రం అందజేయగా సభకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చి సభకు హుజురాబాద్ నియోజక వర్గ వ్యాప్తంగా రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు ఈసందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొనే పాలకులు రైతుల సంక్షేమంపై ఇచ్చిన హామీల అమలులో ఎందుకు నిర్లక్ష్యం చేస్తోంది. వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు ఎందుకు తగ్గాయి? రెండు లక్షల రుణ మాఫీలో అర్హులైన మిగతా 70 శాతం రుణమాఫీ ఎందుకు పూర్తి చేయడం లేదు ? కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ఎక్కడ అని నిలదీశారు .ఇప్పటికే రెండు సార్లు ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను సర్కార్ ఎందుకు పూర్తి స్థాయిలో విడుదల చేయడం లేదు ? అన్ని పంటలకు రూ 500 బోనస్ ఇస్తామని ఎందుకు కొంత మేరకు మాత్రమే ఇస్తున్నారు? విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ ఎందుకు నిలిచి పోయింది? జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని పోలాడి ప్రశ్నించారు .నామ మాత్రంగానే ఓసి కార్పొరేషన్లు ప్రకటించిన ప్రభుత్వం వాటికి పాలక మండలి ఏర్పాటు చేయకుండా చట్ట బద్ధత కల్పించక నిదులు ఎందుకు కేటాయించలేదు? గతంలో ఉన్న పాల ఉత్పత్తి దారులకు లీటరుకు 4 రూపాయల రాయితీ ఎందుకు నిలిపి వేశారు? .50 ఏళ్లు నిండిన రైతులకు నెలకు ఆరు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం ఎప్పుడు అని పోలాడి ప్రశ్నల వర్షం కురిపించారు. రైతులను నిలువు దోపిడి చేస్తున్న ప్రైవేట్ సీడ్ కంపెనీల యాజమానుల ఆగడాలను ఎందుకు అరి కట్టడం లేదు? . ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతుల పంటలను పూర్తిగా ఎందుకు కొనుగోళ్లు చేయడం లేదు? గ్రామీణ ప్రాంతాలలో కూలీల కొరత ఖర్చుల పెరుగుదల నేపథ్యంలో ఉపాధి హామీ పథకం తో వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మీన మేషాలు లెక్కిస్తుంది?. ఇచ్చిన హామీల మేరకు జాబ్ క్యాలెండర్ ఎక్కడ ?యువతకు ఉద్యోగాలు ఎప్పుడు కల్పిస్తారు! ఆర్థికంగా వెనుకబడిన ఓసి ల సంక్షేమం కోసం కమిషన్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారని పోలాడి రామారావు సూటిగా ప్రశ్నించారు. ఈ డిమాండ్ల సాధనకోసం. ఏప్రిల్ 28 న కరీంనగర్ లో రైతు ప్రజాసంఘాల ఐకాస ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త రైతుల మహా గర్జన సమర భేరి సభను పార్టీల కతీతంగా చారిత్రాత్మకంగా నిర్వహిస్తామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచే 50 వేల మంది తరలి వస్తున్నారని సభకు 30 వేల మంది మహిళలు 10; వేల మంది యువత తరలి వస్తున్నారని ఇతర జిల్లాల నుంచి లక్షకు పైగా స్వచ్ఛందంగా వాహనాలు ఏర్పాటు చేసుకొని సభకు హాజరు కానున్నట్లు మొత్తంగా రెండు లక్షల మంది కి తగ్గకుండా వస్తున్నారని మానకొండూర్ చొప్పదండి హుస్నాబాద్ హుజురాబాద్ నియోజక వర్గాల నుంచి 800 ట్రాక్టర్ల తో మిగతా వారు 1500 బస్సులో ఇతర వాహనాల ద్వారా సభకు రావడానికి ఎక్కడికక్కడ సమన్వయ కమిటీ తరపున శరవేగంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు.రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున తరలి వచ్చి మహాగర్జన సభను విజయవంతం చేయాలని పోలాడి రామారావు కోరారు ఈ కార్యక్రమంలో రైతు ప్రజాసంఘాల రాష్ట్ర జిల్లా నియోజక వర్గ నాయకులు పోరెడ్డి శంతన్ రెడ్డి.ఎడవెల్లి కొండాల్ రెడ్డి. ఇనిమళ్ళ సురేందర్ రెడ్డి. పోల్సాని రామారావు. ప్రతాప తిరుమల రెడ్డి. కొలిపాక సమ్మయ్య కౌన్సిలర్లు గందే శ్రీనివాస్. కసిరెడ్డి లావణ్య నర్సింహా రెడ్డి. ప్రతాప మంజుల కృష్ణ నాయకులు కొండ్ర నరేష్. ముక్క రమేష్. గోవర్ధన్ అన్నాడి రవీందర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి ల తో పాటు పలువురు సర్పంచులు సింగిల్ విండో మాజీ చైర్మన్లు మాజీ ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీ లు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగే అంబేద్కర్ 135వ జయంతి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

– జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ గౌడ్.

తెలంగాణ పత్రిక హుజురాబాద్:ప్రతినిధి/ఏప్రిల్ 6.

బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెన్జీ కుమారి మాయావతి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించింది.అందులో భాగంగా అదిలాబాద్ జోన్ (వన్) పరిధిలో అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ జహీరాబాద్ పార్లమెంటరీ స్థాయిలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని కరీంనగర్లోని మహాత్మ జ్యోతి రావు పూలే (సర్కస్ గ్రౌండ్) మైదానంలో ఈనెల 14న బి.ఎస్.పి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ గౌడ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణ పేదలందరూ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ సంఘ నాయకులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్, బీఎస్పీ ఎమ్మెల్యే ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, హైదరాబాద్ మండల ఇన్చార్జ్ రామ్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు కందే తిరుపతి, పట్టణ అధ్యక్షులు గరవేణ శ్రీకాంత్ , మామిండ్ల మల్లయ్య, మీడియా సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ మంద జగన్ , బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు మాదుగుల ఓదెలు,తునికి సమ్మయ్య , తదితరులు పాల్గొన్నారు.



# సెస్ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు

-అన్నల్దాస్ భాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు.

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సెస్ విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించొద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నలాస్ భాను అన్నారు. సోమవారం సిరిసిల్లలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భాను మాట్లాడుతూ సెస్ విషయంలో అనేక అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సెస్ నష్టాల్లో కురుకుపోవడానికి కారణమైన నాయకుల విషయంలో స్పందించని తీరుపై విస్మయం వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే అప్పటి విద్యుత్ నియంత్రణ మండలి మాజీ అధ్యక్షులు ఫిర్యాదు చేయడం వల్లే సెస్ లైసెన్స్ రెన్యువల్ కాలేదనే విషయాన్ని గుర్తు చేశారు. సాక్షాత్తు అప్పట్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సెస్ పాలకవర్గం తీరును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. తక్షణమే గతంలో జరిగిన అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్. చేశారు. ఎస్పీడీసీఎల్ పర్యవేక్షణలో మూడు రోజుల్లోనే ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు సంబంధించిన సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. నాలుగవ కేటగిరి నుండి మూడవ గెటగిరికి మార్చిన అప్పటి మంత్రి స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సెస్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తున్న ఎన్పీడీసీఎల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలకు కారణమైన పరిస్థితులను చక్కదిద్ది సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించే విద్యుత్తును మూడవ కేటగిరి నుండి మళ్లీ నాలుగవ కేటగిరికి తీసుకొచ్చిన ఎన్పీడీసీఎల్ అధికారులకు నేత పారిశ్రామికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలను పక్కదారి పట్టించే చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని బిఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి అన్నారు. సమావేశంలోపలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి గంగరాజు, వంగ శ్రవణ్, పిట్టల దేవరాజ్, సబ్బని వేణు పాల్గొన్నారు.




## అకాల వర్షం వల్ల మొక్కజొన్న పంట నష్టం అధికారుల పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06 , తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామానికి చెందిన రైతు ఎర్ర శ్రీనివాస్ రెండు ఎకరాలు 20 గుంటల మొక్కజొన్న పంట అకాల వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. పంట నష్టాన్ని గమనించిన రైతు వెంటనే ప్రణీత ఫోన్ ద్వారా సమాచారం అందించారు.దీంతో స్పందించిన అధికారులు ఏఈఓ రవళి మేడంను సంఘటనా స్థలానికి పంపించారు. రవళి పంటను ప్రత్యక్షంగా పరిశీలించి, జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా గవర్నమెంట్‌కు పూర్తి నివేదికను పంపిస్తామని ఆమె రైతుకు తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసల జల్లు కురిపిస్తున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ యజమానులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఏప్రిల్ 06




సెస్ పరిధిలోని సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ లో ఉన్న విద్యుత్ సమస్యలకు సంబంధించి పరిష్కారం చూపి పరిశ్రమకు చేయూత అందించారని పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు భాస్కర్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యవర్గ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి వస్త్ర పరిశ్రమ అనుబంధం పరిశ్రమ ల నిర్వాహకులతో జరిపిన సమావేశంలో బ్యాక్ బిల్లు పేరుతో ఉత్పన్నం అవుతున్న సమస్యలకు పరిష్కారం చూపారని తెలిపారు. వస్త్ర పరిశ్రమకు సంబంధించి ఇప్పటివరకు మూడో కేటగిరీలో ఉన్న విద్యుత్ మీటర్లను మళ్లీ నాలుగవ కేటగిరీలోకి మార్చడం వల్ల వస్త్ర పరిశ్రమకు చేయూత ఇచ్చినట్లు అయ్యిందని ఆయన స్పష్టం చేశారు. ఎన్పీడీసీఎల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, ఎన్పీడీసీఎల్ అధికారులు తీసుకున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నేతన్న విగ్రహం వద్ద పాలభిషేకం నిర్వహించనున్నట్లు ఆడెపు భాస్కర్ తెలిపారు. సమావేశంలో పాలిస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంకారపు రవి, కళ్యాణపు సుభాష్, దూడం శంకర్, గోవింద్ రవి, మండల సత్యం, బోద్దుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 253 దరఖాస్తులు

**-స్వీకరించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06, తెలంగాణ పత్రిక

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అర్జీలు పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 253 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 67, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి 64, హౌసింగ్ శాఖకు 46, జిల్లా పంచాయతీ అధికారికి 13, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 9, జిల్లా విద్యాధికారికి 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, నీటి పారుదల శాఖ, సెస్ సంస్థ, ఎస్డీసీ, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వైద్యాధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు మూడు చొప్పున, జిల్లా అటవీశాఖ అధికారి, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లకు రెండు చొప్పున, చేనేత చేనేత శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిజిల్లా పౌర సంబంధాల అధికారి, ఈ డీ ఎం, ఆర్ అండ్ బీ అధికారి, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి, పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధా భాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణదారులు మన ఇసుక వాహనంతోనే దరఖాస్తు చేసుకోవాలి

**-మన ఇసుక వాహనం, వెబ్సైట్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు**
**-నేరుగా కూపన్లు ఇచ్చే విధానం రద్దు**
**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06, తెలంగాణ పత్రిక

నిర్మాణదారులు ఇసుక కోసం మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం అప్లికేషన్, ఆన్లైన్ వెబ్ సైట్ లో నిర్మాణదారులు ద్వారా తమకు నచ్చిన ఇసుక రీచ్ నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని, దరఖాస్తు చేసుకోవడం చాలా సులభమని పేర్కొన్నారు. నిర్ణీత పత్రాలు జత చేస్తే ఇసుక పొందవచ్చని స్పష్టం చేశారు.జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించవచ్చని, ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం రద్దు అయిందని వెల్లడించారు. ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తున్నామని, ఇసుక కేటాయింపు, తరలింపు పూర్తి పారదర్శకంగా ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. మధ్యవర్తుల అవసరం లేకుండా ప్రజలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో కల్పించిందని, దీనివల్ల అక్రమ రవాణా నివారించబడుతుందని పేర్కొన్నారు.అలాగే మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 040-23120421/8333923732 ఫోన్ నంబర్లు అందుబాటులో ఉన్నాయని, మెయిల్ ఐడీ helpdesk.tsmiv@cgg.gov.in సేవలు ఉన్నాయని తెలిపారు. ఇసుక బుక్ చేసుకునేటప్పుడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారి జారీ చేసిన ధ్రువపత్రం, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రం, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం (అప్లోడ్ చేసే డాక్యుమెంట్స్ 200 కేబీ లోపల ఉండాలని పీడీఎఫ్, జేపీజీ విధానంలో ఉండాలి) తెలిపారు. నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఇసుక పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపు నిచ్చారు.



# ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**-ఇందిరమ్మ ఇళ్లపై మిషన్ మోడ్‌లో పని చేయాలి**
**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఏప్రిల్ 06, తెలంగాణ పత్రిక

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, జిల్లాలో మొత్తం 16 వేల 495 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఫీల్డ్ విజిట్స్‌లో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లపై సరైన దృష్టి లేదని, పనుల పురోగతి తక్కువగా ఉందని గమనించామని తెలిపారు. ప్రజావాణిలో గృహాలపై ఎక్కువ సంఖ్యలో వినతులు రావడం మండలాల్లో పనితీరును సూచిస్తోందని అన్నారు. ఇసుక సమస్య కూడా ప్రస్తుతం పరిష్కారమైందని, ఇక పనుల పురోగతి గణనీయంగా పెరగాలని ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో 9 వేల 217 ఇళ్లు స్లాబ్ దశలో ఉండగా, సుమారు 2 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులోగా కనీసం 8 వేలు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లను పూర్తిచేసి, మొత్తం 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించడం తక్షణ లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు.అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని సాధించేందుకు వారాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఏప్రిల్ 10,17,24,30 తేదీలను సమీక్ష రోజులుగా నిర్ణయించి వారం, వారం జరిగిన పురోగతిని సమీక్షిస్తామని, బిల్లుల చెల్లింపుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమన్వయంతో మిషన్ మోడ్‌లో పని చేయాలని సూచించారు. గుడిసెల రహిత తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, జిల్లాలో గుడిసెలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా గుడిసెల గుర్తింపు సర్వేను థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చేస్తామని, తప్పులు ఉంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు గుడిసెలపై సరైన సమాచారం వెంటనే సేకరించాలని ఆదేశించారు. గుడిసెలలో నివసిస్తున్న వారిని, టార్పాలిన్ కవర్ల క్రింద నివసించే వారిని, హోమ్ లెస్ వారిని గుర్తించాలని సూచించారు. ఈ సర్వే ఖచ్చితంగా నిర్వహించి 2 రోజుల్లోపు తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గుడిసెల గుర్తింపు అనంతరం, మొదటి దశలో ఇళ్లు నిర్మించని లబ్ధిదారుల వద్ద మిగిలిన ఇళ్లను గుడిసెలలో నివసించే వారికి కేటాయించా లని సూచించారు. జిల్లాలో సుమారు 1,943 గృహాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని పేర్కొన్న జిల్లా కలెక్టర్, అందులో 252 గృహాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద లబ్ధిదారులు ప్రారంభించ లేకపోయారని, మొదటి దశలో గృహాలు మంజూరై కూడా ఆర్థిక సమస్యల వల్ల పనులు ప్రారంభించ లేకపోయిన 252 గుడిసెల లబ్ధిదారుల ఇళ్లను ఒక వారం లోపు వెంటనే ప్రారంభించాలన్నారు. ఇందు కోసం రుణాలను మంజూరు చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పిడీ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్లలో ఈట్ రైట్ వాకథాన్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06, తెలంగాణ పత్రిక

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య అవగాహన పై ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో ఈట్ రైట్ వాకథాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్య, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ కళాశాలల విద్యార్థులతో కలిసి 'ఈట్ రైట్ వాకథాన్' నిర్వహించారు. పోషకాహారం పై రూపొందించిన పోస్టర్లతో ర్యాలీ తీశారు.

# ప్రేమించినోడే.. కడతేర్చాడు

ఏప్రిల్ 06, తెలంగాణ పత్రిక



మహబూబ్‌నగర్ జిల్లాలో వెలుగు చూసిన దారుణం పెద్దలను ఎదిరించి మరీ పెళ్లి చేసుకున్న యువతి ఏడాదికే భార్యను చంపిన భర్త చందు మృతదేహాన్ని సంచిలో చుట్టి పొలానికి తీసుకెళ్లిన భర్త ఆతర్వాత ఆత్మహత్య చేసుకుందని డ్రామాలు నర్సింగ్ పూర్తి చేసిన యువతి శ్రీదేవి పెళ్లి తర్వాత నరకం చూపించిన భర్త చందు ప్రేమ పెళ్లి కావడంతో పేరెంట్స్ కూడా చెప్పుకోలేకపోయిన శ్రీదేవి పరారీలో ఉన్న నిందితుడు.

## మచిలీపట్నంలో ఆదర్శ ప్రేమ వివాహం ప్రేమకు కొత్త నిర్వచనం

ఏప్రిల్ 06, తెలంగాణ పత్రిక



మచిలీపట్నంలో ఒక యువతి తన ప్రేమను నిలబెట్టుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలిచింది. ప్రేమకు రూపం, ఎత్తు, అందం వంటి భేదాలు లేవని, కులం--మతం కూడా అడ్డుకావని ఈ జంట మరోసారి నిరూపించింది. రాజుపేటకు చెందిన యువతి, మరుగుజ్జు వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అదే ప్రాంతానికి చెందిన వేముల శశి మరియు ఓ ముస్లిం యువతి మధ్య 9వ తరగతిలో ప్రారంభమైన స్నేహం క్రమంగా ప్రేమగా మారి, ఇప్పుడు వివాహ బంధంగా మారింది. యువకుడు జిల్లా కోర్టులో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తుండగా, యువతి మెడికల్ షాప్‌లో పనిచేస్తోంది. ప్రేమలో ఎలాంటి అడ్డంకులు లేవని నమ్మిన ఈ జంట తమ నిర్ణయంపై నిలబడింది. అయితే ఈ ప్రేమ వివాహానికి పెద్దల అంగీకారం లభించలేదు. యువతి తల్లిదండ్రులు, బంధువులు ఈ వివాహానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనితో యువజంటకు కుటుంబ సభ్యుల నుండి ఒత్తిడి పెరిగింది. తమ ప్రేమను కాపాడుకోవాలనే ఉద్దేశంతో యువజంట ఇనుకుదురుపేట పోలీసులను ఆశ్రయించింది. తమకు భద్రత కల్పించాలని పోలీసులను కోరింది. ప్రేమకు హద్దులు లేవని, నిజమైన అనుబంధం ఉంటే ఎలాంటి అడ్డంకులు ఎదురైనా దాటవచ్చని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

## మహిళా కౌన్సిలర్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**-అన్వర్ అసభ్య ప్రవర్తన పై చర్యలు తీసుకోవాలి**
**-సమాజం సిగ్గుపడేలా అన్వర్ ప్రవర్తన**
**-దాడి పై ఫిర్యాదు చేస్తాం**
**-మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ**

ఏప్రిల్ 06, తెలంగాణ పత్రిక



వైరా మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయ పై దాడి చేసిన అన్వర్ ను కఠినంగా శిక్షించి మరోసారి మహిళల వైపు కన్నెత్తి చూడకుండా అసభ్య ప్రవర్తన ప్రవర్తించకుండా చర్యలు తీసుకోవాలని వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు .సోమవారం కౌన్సిలర్ ముళ్లపాటి విజయ ను డాక్టర్ కాపా చంద్రకళ మహిళా కౌన్సిలర్లు వేముల శ్రావణి, చింత నిప్పు సులోచన ,ఉండ్రు వరలక్ష్మి తో కలిసి మాట్లాడుతూ వార్డులో అమృత్ పథకం కింద త్రాగునీటి సరఫరా కోసం అభివృద్ధి పని లో భాగంగా పైపులై నిర్మాణం జరుగుతుంటే నిర్మాణ పనుల వద్దకు పర్యవేక్షణకు వెళ్ళిన కౌన్సిలర్ విజయ పై అసభ్యంగా ప్రవర్తించిన అన్వర్ ఒక మహిళా అని చూడకుండా అసభ్యంగా సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన తీరు అక్కడున్న ప్రజలు ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించారు, అభివృద్ధి పనులను అడ్డుకోవడమే కాకుండా మహిళపై దాడి చేసి కాలు ప్యాక్చర్ కి కారణమైన వ్యక్తిపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు పెద్దపిట చేస్తుంటే అలాంటి మహిళలను గౌరవించాల్సింది పోయి మహిళలపై దాడులకు పాల్పడుతూ అసభ్య ప్రవర్తన చేయడం సిగ్గుచేటని అన్నారు అతనిపై 6 తమ్ముళ్లు (అంతా మగవారే) అతనితో పాటు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక

GENERAL NEWS

## తమిళ టీవీ నటి సుభాషిణి ఆత్మహత్య.. వీడియో కాల్ వాగ్వాదమే కారణమా



బుల్లితెర నటి సుభాషిణి (36) ఆత్మహత్య ఘటన చెన్నైలో కలకలం సృష్టించింది. భర్తతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్న సమయంలో జరిగిన వాగ్వాదం ఈ దారుణానికి దారితీసినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. చెన్నై పోరూరులోని ఒక ప్రైవేట్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న సుభాషిణి, ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. శ్రీలంకకు చెందిన సుభాషిణి, తన భర్త పిప్పిన్‌తో కలిసి బెంగళూరులో ఉండేది. అయితే వృత్తిరీత్యా షూటింగ్‌ల కోసం చెన్నైలోని పోరూరులో ఒంటరిగా ఉంటోంది. ప్రముఖ టీవీ సీరియల్ ‘కయల్‘ ద్వారా ఆమె మంచి గుర్తింపు పొందింది. సోషల్ మీడియాలో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉంది. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, నిన్న రాత్రి భర్తతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్నప్పుడు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత మనస్థాపానికి గురైన ఆమె ఈ విపరీత నిర్ణయం తీసుకున్నట్లు అనుమానిస్తున్నారు. కుటుంబ సమస్యల కారణంగానే ఆమె గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారని, అదే ఆత్మహత్యకు ప్రేరేపించి ఉండవచ్చని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం పోరూర్ పోలీసులు కేసు నమోదు చేసి, ఆ వీడియో కాల్ లో జరిగిన సంభాషణలు, ఇతర కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ హఠాత్పరిణామంతో ఆమె అభిమానులు, తోటి నటీనటులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

## ‘సరస్వతి‘ (అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ



తెలుగు .. తమిళ భాషల్లో వరలక్ష్మి శరత్ కుమార్ కి మంచి క్రేజ్ ఉంది. ఒక వైపున నెగెటివ్ షేడ్స్ తో కూడిన పాత్రలను .. మరోవైపున నాయిక ప్రధానమైన పాత్రలను చేస్తూ వెళుతోంది. రీసెంటుగా ఆమె చేసిన సినిమానే ‘సరస్వతి‘. ఈ సినిమాలో ఆమె టైటిల్ రోల్ ను పోషించడమే కాదు, దర్శక నిర్మాతగా కూడా వ్యవహరించారు. మార్చి 6వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, ఈ నెల 3వ తేదీ నుంచి ‘అమెజాన్ ప్రైమ్‘ లో స్ట్రీమింగ్ అవుతోంది. హైదరాబాదులో లక్ష్మి (వరలక్ష్మి శరత్ కుమార్) ఒక హాస్పిటల్లో నర్స్ గా పనిచేస్తూ ఉంటుంది. తన కూతురు ‘సరస్వతి‘తో కలిసి నివసిస్తూ ఉంటుంది. 12 ఏళ్ల సరస్వతిని ఒక స్కూల్లో చదివిస్తూ ఉంటుంది. ఆమె మాజీ భర్త ఆదిత్య (జీవా) ముంబైలో ఓ డాక్టర్. సరస్వతి బర్త్ డే రోజున స్కూల్లో వదిలి వెళుతుంది లక్ష్మి. సాయంత్రం స్కూల్ కి వెళ్లిన ఆమెకి అక్కడ సరస్వతి కనిపించదు. ఆ ఇంటిపేరు గల అమ్మాయి తమ స్కూల్లో చదవడం లేదని యాజమాన్యం సమాధానమిస్తారు. దాంతో లక్ష్మి నేరుగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి, సీఐ కృష్ణారెడ్డి( మురళీశర్మ)ను కలుస్తుంది. తన కూతురు సరస్వతిపై ముగ్గురు దుర్మార్గులు అత్యాచారం చేసి హత్య చేశారని ఫిర్యాదు చేస్తుంది. స్కూల్ బిల్డింగ్ నుంచి పాపను తీసుకెళ్లి ఫలానా చోటున పాతిపెట్టారని చెబుతుంది. అక్కడికి వెళ్లి చూసిన కృష్ణారెడ్డికి డెడ్ బాడీ కనిపించదు. ఆధారాలు లేకుండా తానేమీ చేయలేనని అతను చేతులెత్తేస్తాడు. అలాంటి పరిస్థితులలో లక్ష్మి, లాయర్ రామానుజం (ప్రకాశ్ రాజ్)ను కలుస్తుంది. రామానుజం ఆ కేసును పరిశీలిస్తూ ఉండగానే, ఒక కలెక్టర్ ను .. పోలీస్ ఆఫీసర్ ను .. జడ్జిని లక్ష్మి హత్య చేస్తుంది. కొన్ని గంటల వ్యవధిలోనే ముగ్గురినీ దారుణంగా చంపుతుంది. దాంతో రామానుజం అయోమయంలో పడిపోతాడు. లక్ష్మి గురించిన విషయాలను తెలుసుకోవడం కోసం, ముంబైలోని ఆదిత్య దగ్గరికి వెళతాడు. అక్కడ అతనికి ఎలాంటి నిజాలు తెలుస్తాయి? అప్పుడతను ఏం చేస్తాడు? అనేది మిగతా కథ. ఇది సాయిమాధవ్ బుర్రా రాసిన కథ. సమాజంలో ఉన్నతమైన పదవులలో ఉన్న ముగ్గురు వ్యక్తులను లక్ష్మి చాలా దారుణంగా హత్య చేస్తుంది. తన 12 ఏళ్ల కూతురు చనిపోవడానికి కారకులు వాళ్లేనని న్యాయస్థానంలో చెబుతుంది. ఆ ముగ్గురూ నేరం చేశారనడానికి ఎలాంటి ఆధారాలు లభించవు. అలాగే వాళ్లను లక్ష్మి అంతం చేసిందనడానికి సాక్ష్యాలు ఉండవు. దాంతో అటు న్యాయం - ఇటు చట్టం ఎలా స్పందించాయనే అంశం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. లక్ష్మి పాత్రను ప్రధానంగా చేసుకుని రచయిత ఈ కథను అల్లుకున్నాడు. ప్రధానమైన పాత్ర అయిన లక్ష్మి, ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ వెళుతుంటుంది. తెరపై డాక్టర్లను .. లాయర్లను .. న్యాయమూర్తులను .. పోలీస్ ఆఫీసర్లను ఆమె అయోమయంలోకి నెడుతూ ఉంటుంది. ఈ అయోమయంలో నుంచే ఆసక్తి పుట్టేలా రచయిత కథను మలుపులు తిప్పుతూ వెళ్లాడు. పోలీస్ ఇన్వెస్టిగేషన్ .. లక్ష్మి ఫ్లాష్ బ్యాక్ ఆడియన్స్ లో మరింత కుతూహలాన్ని పెంచే అంశాలుగా కనిపిస్తాయి. లక్ష్మి తీరు .. ఒక వైపున ఆరోపణలు చేస్తూనే .. మరో వైపున హత్యలు చేసే ఆమె ధోరణి గురించి మాజీ భర్త ద్వారా తెలుసుకోవడానికి లాయర్ రామానుజంగా ప్రకాశ్ రాజ్ ముంబై వెళ్లిన దగ్గర నుంచి కథలో ట్విస్ట్ పడుతుంది. అయితే ఆ ట్విస్ట్ ను ఎంజాయ్ చేయడానికి ఉండదు. ఎందుకంటే అసలు ఏం జరిగి ఉంటుందనేది ఆడియన్స్ గెస్ చేయడానికి అవసరమైన సంకేతాలను కూడా ఆ ట్విస్ట్ ఇచ్చేస్తుంది. లక్ష్మికి జరిగిన అన్యాయం .. ఆమె గతం .. కూడా రొటీన్ గా అనిపిస్తాయి. ఎప్పుడైతే ఏం జరిగి ఉంటుందనేది ప్రేక్షకులకు అర్థమైపోతుందో అప్పటి నుంచి ఇక ఇంట్రెస్ట్ తగ్గిపోతుంది. ఆధారాల కోసం పరుగులు .. ఇన్వెస్టిగేషన్ హడావిడి కథలో పెద్దగా కనిపించవు. లక్ష్మి పాత్ర తరువాత కాస్త ప్రభావితం చేసే పాత్ర ఏదైనా ఉందంటే, అది ప్రకాశ్ రాజ్ పాత్రనే. మురళీశర్మ .. నాజర్ .. రావు రమేశ్ పాత్రలను సరిగ్గా ఉపయోగించుకోలేదేమో అనిపిస్తుంది. సాయిమాధవ్ బుర్రా తయారు చేసిన కథనే అయినప్పటికీ, అంత విభిన్నమైనదిగా .. విలక్షణమైనదిగా అనిపించదు. సంభాషణల పరంగా కూడా అంతగా ప్రభావితం చూపలేకపోయింది. మంచి క్రేజ్ ఉన్న తారాగణాన్నే తీసుకున్నారుగానీ, ఆ పాత్రలను సమర్థవంతంగా డిజైన్ చేయలేకపోయారు. ఎడ్విన్ సకాయ్ ఫొటోగ్రఫీ .. తమన్ నేపథ్య సంగీతం .. వెంకట్ రాజన్ ఎడిటింగ్ ఫరవాలేదు. వరలక్ష్మి శరత్ కుమార్ విలనిజాన్ని చూడటానికి తెలుగు ప్రేక్షకులు ఇష్టపడుతూ ఉంటారు.

## 15 ఏళ్లకే ఆ నరకం చూశాను: డీప్‌ఫేక్ ఫొటోల పై జాన్వీ కపూర్



టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతున్న నటి జాన్వీ కపూర్, తన టీనేజ్ రోజుల్లో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని పంచుకుంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన జాన్వీ, టెక్నాలజీ దుర్వినియోగం వల్ల తాను ఎదుర్కొన్న మానసిక వేదనను బయటపెట్టింది. స్కూల్ రోజుల్లో జాన్వీకి కేవలం 15 ఏళ్లు ఉన్నప్పుడు, ఆమె ఫొటోను సాంకేతికతతో అసభ్యకరంగా మార్చి ఒక అశ్లీల వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. తన స్నేహితురాలు ఆ ఫొటోను చూపించే వరకు తనకు విషయం తెలియదని, అది చూసి ఏం చేయాలో పాలుపోక ఎంతో ఏడ్చానని ఆమె ఎమోషనల్ అయింది. సోషల్ మీడియాలో నైతికత ఉండదని ఆ చిన్న వయసులోనే తనకు అర్థమైందని, భవిష్యత్తులో ఇలాంటివి ఎదుర్కోవడానికి అప్పుడే మానసిక ధైర్యాన్ని పెంచుకున్నానని తెలిపింది. ఇప్పుడు తనపై వచ్చే నెగటివ్ కామెంట్లను లేదా మార్ఫింగ్ ఫొటోలను పెద్దగా పట్టించుకోనని జాన్వీ స్పష్టం చేసింది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఇలాంటి సవాళ్లు తప్పవని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవడమే మార్గమని ఆమె యువతకు సూచించింది. కెరీర్ విషయానికి వస్తే... ‘దేవర’ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన జాన్వీ, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన ‘పెద్ది’ సినిమాలో నటిస్తోంది. వీటితో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులతో ఆమె బిజీగా ఉంది.

## విజయ్‌తో ఎఫైర్ రూమర్ల పై ఆసక్తికర పోస్టులతో స్పందించిన త్రిష



స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్, నటుడు విజయ్‌తో ప్రేమలో ఉన్నారంటూ సాగుతున్న ప్రచారంపై పరోక్షంగా స్పందించారు. ఈ ఊహాగానాల పై ఆమె నేరుగా వ్యాఖ్యానిం చకపోయినా, తన సోషల్ మీడియాలో పెట్టిన కొన్ని అర్థవంతమైన పోస్టులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అభిమానులు,నెటిజన్లు ఈ పోస్టుల వెనుక ఆంతర్యాన్ని విశ్లేషిస్తున్నారు. తన సోషల్ మీడియా ఖాతాలో త్రిష షేర్ చేసిన కోట్స్ ఆకర్షిస్తున్నాయి. ‘మన శాంతికి భంగం కలిగించే దేన్నైనా వదిలేయాలి’, ‘మీ విలువ మీకు తెలిసినప్పుడు, ఇతరుల మాటలు మిమ్మల్ని బాధించలేవు’ అనే అర్థం వచ్చేలా ఉన్న ఈ పోస్టులు.. తనపై వస్తున్న పుకార్లకు సమాధానంగానే పెట్టారని పలువురు భావిస్తున్నారు. కొన్నిసార్లు మౌనమే ఉత్తమ సమాధానం అనే భావనను కూడా ఆమె పంచుకున్నారు. గతంలో విజయ్, త్రిష జంటగా నటించిన ‘లియో’ సినిమా సమయంలో వీరి మధ్య ప్రేమాయణం సాగుతోందంటూ ప్రచారం మొదలైంది. ఇటీవల వీరిద్దరూ విదేశాల్లో కలిశారంటూ కొన్ని ఫోటోలు వైరల్ కావడంతో ఈ పుకార్లు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, ఆ ఫోటోలు మార్ఫింగ్ చేసినవని కొందరు కొట్టిపారేస్తున్నారు.ఈ రూమర్ల నడుమ త్రిష తన కెరీర్‌పైనే పూర్తి దృష్టి సారించారు. ప్రస్తుతం ఆమె పలు భారీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. అనవసరమైన ప్రచారాన్ని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతున్నారని ఆమె అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

## ‘రాకాస’కు అదిరిపోయే వసూళ్లు.. రెండు రోజుల్లో రూ.10 కోట్లు దాటిన గ్రాస్




యంగ్ హీరో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన హారర్ కామెడీ చిత్రం ‘రాకాస‘ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబడుతోంది. విడుదలైన తొలి రెండు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 10.30 కోట్ల గ్రాస్ సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 3న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రానికి తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్ లభించింది. దీంతో మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 5.6 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర యూనిట్ పోస్టర్ ద్వారా వెల్లడించింది. వీకెండ్ కూడా కలిసి రావడంతో రెండో రోజు కూడా అదే జోరును కొనసాగించింది. సినిమాకు వస్తున్న స్పందన పట్ల చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ ‘బ్లాక్‌బస్టర్ సక్సెస్ మీట్‘ నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాత నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. “ప్రీమియర్ల నుంచే మా సినిమాకి మంచి రెస్పాన్స్ దక్కింది. ఎంటర్టైన్మెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతో తీసిన మా ‘రాకాస‘ని చూసి ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు” అని తెలిపారు. మెగా డాటర్ నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై జీ స్టూడియోస్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాతో మానస శర్మ దర్శకురాలిగా పరిచయమయ్యారు. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, గెటప్ శ్రీను, బ్రహ్మాజీ కీలక పాత్రలు పోషించారు.

## అనిల్ రావిపూడికి దిల్ రాజు బంపర్ ఆఫర్



తన తదుపరి మల్టీస్టారర్ సినిమా హీరోయిన్ ఎంపికపై వస్తున్న ఊహాగానాలకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరదించారు. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ హీరోలుగా తాను తెరకెక్కిస్తున్న చిత్రంలో కృతిశెట్టిని ఓ కథానాయికగా తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో కొన్ని రోజులుగా మీడియాలో వస్తున్న కథనాలకు స్పష్టత లభించినట్లయింది. ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి జంటగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ‘ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ, అనిల్ రావిపూడిలో మంచి నటుడు ఉన్నాడని, అవకాశం వస్తే తానే హీరోగా పరిచయం చేస్తానని అన్నారు. దిల్ రాజు ఆఫర్‌పై అనిల్ రావిపూడి స్పందిస్తూ.. “దిల్ రాజు గారి ఆఫర్ బాగుంది. కానీ, ఇప్పట్లో నటించే ఆలోచన లేదు. ఆయన నిర్మాతగా ప్రదీప్ హీరోగా సినిమా తీస్తే నేను డైరెక్ట్ చేస్తాను“ అని చమత్కరించారు. ఇదే వేదికపై తన కొత్త సినిమా హీరోయిన్‌పై స్పష్టత ఇచ్చారు. “మా సినిమాలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే చాలా రూమర్లు వచ్చాయి. వాటన్నింటికీ ఇప్పుడు చెక్ పెడుతున్నా“ అని తెలిపారు. ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ‘ హీరో ప్రదీప్ రంగనాథన్‌ను అనిల్ రావిపూడి ప్రశంసించారు. ప్రదీప్ హీరోలా కాకుండా మనలో ఒకడిలా ఉంటాడని, అందుకే ప్రేక్షకులు ఆయనను అంతగా ఆదరిస్తున్నారని కొనియాడారు. కాగా, ‘లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ‘ చిత్రం ఏప్రిల్ 10న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143